# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ అదివారం 28-04-2024 సంపుటి: 17 సంచిక: 48 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


రాగల ఐదురోజుల పాటు

## వడగాలులు

హైదరాబాద్,ఏప్రిల్27:
తెలంగాణ రాగల ఐదురోజుల్లో వడగాలులు వీస్తాయని.. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం తేమతో కూడిన

మిగతా 2లో..

ఎన్నికల కోడ్ తరువాత

## నిరుపేదలకు ఇళ్లు

పెద్దపల్లి ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

పెద్దపల్లి,ఏప్రిల్27:
ఎన్నికల కోడ్ అయిపోగానే అర్హులకు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి శ్రీధర్ బాబుతో

మిగతా 2లో..

# పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం

అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం

400 సీట్ల లక్ష్యం వెనుక రాజ్యాంగం మార్చే కుట్ర

మీడియా సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్27:
న్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ,

మిగతా 12లో..

## తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం పోటీ నుంచి విరమణ

బిజెపిని ఢీకొనేందుకు కలసి పోరాడాలని నిర్ణయం

సిఎం రేవంత్‌తో భేటీలో తమ్మినేని వీరభద్రం చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్27:
తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేసి అయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

మిగతా 12లో..

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

మాయమాటలతో అధికారంలోకి వచ్చారు

అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట,ఏప్రిల్27:
కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉద్భతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్థబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని వెల్లడించారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే

మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ

కరీంనగర్,ఏప్రిల్27:
కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో అక్కడ మాట్లాడారు. మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బండి సంజయ్ శనివారం ఉదయాన్నే కరీంనగర్ లోని ఓ కాలేజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ కి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. 'దేశాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థి కాంగ్రెస్ లో ఉన్నారా. కాంగ్రెస్ ను దేశం నమ్మడం లేదు. కనీసం పీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఇక్కడ పోటీ

మిగతా 12లో..

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం

తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కేటీఆర్

కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

వివరాలు తెలుసుకోవాలంటే చెబుతారు

కొన్ని విషయాల్లో మోడీని నమ్మి మోసపోయాం

అనవసరంగా నోట్లరద్దుకు మద్దతు ఇచ్చాం

బిఆర్ఎస్ 8నుంచి 9 సీట్లు సాధిస్తుంది

మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్27:
విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే

మిగతా 2లో..

## ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర

మేడిగడ్డ కుంగితే కేసీఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు

కేసీఆర్ కనుసన్నల్లోనే ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం

మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

వరంగల్,ఏప్రిల్27:
దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు.

మిగతా 2లో..

## కేసీఆర్ కరెంట్ కోతలు ఉత్తిదే

ట్వీట్‌పై సిఎం రేవంత్ స్పందన

విచారణకు ఆదేశించడంతో బయటపడ్డ నిజాలు

ఎక్కడా కోతలులేవని తేల్చిన విద్యుత్ అధికారులు

హైదరాబాద్,ఏప్రిల్27:
కెసిఆర్ కరెంట్ కోతలపై చేసిన ట్వీట్ ఉత్తిదే అని తేలిపోయింది. కెటిఆర్ ట్వీట్‌పై స్పందించిన సిఎం రేవంత్ ఆదేశాలతో విద్యుత్ అధికారులు రికార్డులు తనిఖీలు చేశారు. మహబూబ్‌నగర్‌లో మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి ఇంటివద్ద ఎలాంటి కట్స్ లేకుండా విద్యుత్ సరఫరా అయినట్లు రికార్డుల్లో తేలింది. తెలంగాణలో పవర్ కట్స్ అంటూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ చేసిన ట్వీట్.రాజకీయదుమారం రేపింది. నిన్న మహబూబ్ నగర్ లోని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంట్ పోయిందని ట్విట్టర్ లో కేసీఆర్ చెప్పారు. రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందని తనతో ఎమ్మెల్యేలు చెప్పినట్లు చెప్పారు. రాష్ట్రంలో

మిగతా 12లో..

## మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

మే 24నుండి జూన్ 3వరకు పరీక్షల తేదీల మార్పు

హైదరాబాద్,ఏప్రిల్27:
తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను..

మిగతా 12లో..

# మా పథకాలు అమలు చేయకుండా చతికిల

ఉద్యమంచేసి సాధించిన తెలంగాణను కాపాడాం

అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకున వెళ్లాం

నాగర్‌కర్నూలు ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

నాగర్‌కర్నూల్,ఏప్రిల్27:
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహాసముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం.

మిగతా 2లో..

# రఘురాంరెడ్డి భారీ విజయానికి కృషి

కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు

పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం

పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల

పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని

మీ తో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

పటేల్ స్టేడియంలో వాకర్లతో కలిసి ప్రచారం

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

ఖమ్మం,ఏప్రిల్27:
ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారంతో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఇవిఎంలపై సుప్రీం తీర్పు శిరోధార్యం !

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ఇవీఎంలపై పలు సందర్భాల్లో విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవి ట్యాంపరింగ్ అవుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం కూడా పలు సందర్భాల్లో అనుమానాలు నివృత్తి చేసింది. టెక్నీషియన్ల సమక్షంలో వాటి పనితీరును ప్రదర్శించింది. 140కోట్ల జనాభా వున్న భారత్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రజాస్వామ్యం బలపడిందే తప్ప వెనకడగు వేయలేదు. గతంలో పదేళ్ల పాటు అదికారం వెలగబెట్టిన కాంగ్రెస్ హయాంలో కూడా ఇవిఎంల ద్వారానే ఓటింగ్ జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ మధ్యే మోడీ అధికారంలోకి రావడం తో ఈ అనుమానాలు కావాలని రేకెత్తిస్తున్నారు. మోడీ పోటీచేసిన 2014లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నది మరచిపోరాదు. 2019లో మాత్రమే మోడీ తన అధికారం ఉండగా మళ్లీ గగెలుపొందారు. ఇవిఎంలపై ఇలా అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా కొందరు తమ సంకుచిత రాజకీయాలను ప్రదర్శిం చారు. అలాగే మళ్లీ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు వితండవాదం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం, ఇంకు పోయడాలు,దాడులు చేయడం, వాహనాలను దారిమళ్లించడం వంటి ఎన్నో సంఘటనలు చూశాం. ఈ క్రమంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇవిఎంలలో నమోదైన ఓట్లన్నింటినీ వీవీప్యాట్ స్లిప్పులతో నూటికి నూరుశాతం సరిపోల్చిన తరువాతే విజేతలను నిర్ణయించాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రెండురోజుల పాటు విచారణ జరిపి, సరిగ్గా తొలిదశ పోలింగ్ ముందురోజున తీర్పును రిజర్వు చేసిన ఇద్దరు న్యాయమూర్తులూ పదిరోజుల్లోనే దానిని ప్రకటించడం ద్వారా వారు ఈ కేసుకు ప్రాధాన్యానికి ఇచ్చి దేశ గౌరవాన్ని నిలిపారనే చెప్పాలి. అదే సందర్భంలో ఇలాంటి కేసులు వేసే వారికి కూడా హెచ్చరిక చేశారు. ఈవీఎంలమీద నిరసన ప్రదర్శనలు, చర్చాకార్యక్రమాలు జరుగుతుం డటం, ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రముఖులు లేఖలు రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో పిటిషన్ల విచారణ, తీర్పు ప్రకటన త్వరితంగా రావడం అత్యవశ్యకమని సర్వోన్నత న్యాయస్థానం భావించి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ 'ఈవీఎం-వీవీప్యాట్ల లెక్కింపు'నకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ లలో పోలైన అన్ని ఓట్లను మొత్తం వీవీప్యాట్ల స్లిప్పులతో అంటే స్లిప్పులతో సరిపోల్చాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. బ్యాలెట్ పద్ధతిలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పును వెలువరించింది. వివి ప్యాట్ల లెక్కింపు అంటే ఓ రకంగా బ్యాలెట్ లెక్కింపు లాంటిదనే గుర్తించాలి. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులన్నింటినీ పోల్చి చూడాల్సిన పని లేదు. స్లిప్పులను తీసుకుని ఓటరు మరో బాక్స్‌లో వేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రొటోకాల్స్, సాంకేతికంగా ఈవీఎంల పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. అధికారులను అడిగి అన్ని వివరాలను తెలుసుకున్నాకే ఈ తీర్పు చెప్తున్నామని న్యాయమూర్తులు ప్రకటించారు. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను వందశాతం సరిపోల్చాలని వచ్చిన పిటిషన్లు సరికాదని ధర్మాసనం తేల్చింది. అయితే ఇవీఎంలలో ఎన్నికల గుర్తులను లోడ్ చేశాక ఆ యూనిట్‌ను సీల్ చేయాలి. అనంతరం వీటిని కంటైనర్లలో భద్రంగా పెట్టాలి. పలితాలు వెలువడిన కనీసం 45 రోజుల వరకు ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చాలని ఇసిని ఆదేశించడం గమనార్హం. ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తే, వాటిని తనిఖీ చేసుకోవచ్చని కూడా సూచించింది.ఇవీఎంలలోని మైక్రోకంట్రోలర్‌లో బర్న్ చేసిన మెమొరీని ఈవీఎం తయారీదారులైన ఇంజినీర్ల సాయంతో అభ్యర్థులు ఈ తనిఖీలు నిర్వహించుకోవచ్చన్న వెసులబాటును కూడా సుప్రీం ధర్మాసనం కల్పించింది. కంట్రోల్ యూనిట్‌లోని 5 శాతం ఈవీఎంలను, వీవీప్యాట్లను సరిపోల్చుకొని ఈ విధంగా తనిఖీ చేయించుకోవచ్చని తెలిపింది. ఇలాంటి తీర్పుతో మన ప్రజాస్వామ్యం మరింత బలపడిందనే చెప్పాలి. ఇవిఎంలతో కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కించు కున్న కాంగ్రెస్ అగ్రనేతలు ఇప్పుడు దీనికి సమాదానం చెప్పాలి. అక్కడా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించాల్సి ఉంటుందా అన్నది చెప్పాలి. ఈవీఎం వ్యవస్థమీద న్యాయమూర్తులు అపరిమిత విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పుల్లో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం మరీ విశేషం. పిటిషన్‌దారులు వెలిబుచ్చిన అన్ని అభ్యంతరాలు, అనుమానాలు, చేసుకున్న విన్నపాలు అన్నింటినీ కొట్టివేస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేయగం గమనార్హం. బ్యాలెట్ పేపర్ వాడిన రోజుల్లో దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది. బూత్‌ల స్వాధీనం, బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం వంటివి చాలా జరిగాయి. ఈవీఎలు వచ్చిన తరువాత ఆ తరహా అక్రమాలకు పూర్తిగా తెరపడింది. అంతమాత్రాన ఈవీఎంలను ఎంతమాత్రం అనుమానించకూడదని ఏమీ లేదు. వాటిని ట్యాంపర్ చేయవచ్చునన్న వాదనలు, ప్రదర్శనలు జరుగుతున్నప్పుడల్లా ఎన్నికల సంఘం ఖండిస్తూ వస్తున్నది. గుడ్డిగా ఒక వ్యవస్థను అనుమానించడం సరైనది కాదని న్యాయమూర్తులు అన్నారు. సాంకేతిక అంశాలను, నమోదైన డేటాను పరిశీలించిన తరువాత ఈవీఎంలపై అనుమానాలు సహేతుకమైనవి కావని నిర్ధారణకు వచ్చినట్టుగా న్యాయమూర్తులు ప్రకటించారు. కొందరు స్వార్థపరశక్తులు ఈ దేశం సాధించిన విజయాలను తక్కువ చేయాలని చూస్తున్నారని, అభివృద్ధిని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేయాలని ఒక న్యాయమూర్తి ఆగ్రహించారు. 97కోట్ల మంది ఓటర్లున్న దేశంలో నూరుశాతం పేపర్‌స్లిప్పులను సరిపోల్చడం అసాధ్యం. ఇలాంటి పరిస్థితుల్లో అనుమానాలు పక్కన పెట్టి, వాటిని నివృత్తి చేసుకోవాలన్న సుప్రీం ధర్మాసనం సూచనలు శిరోధార్యం.

## కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని విమర్శించారు. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీలు అమయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# రఘురాంరెడ్డి భారీ విజయానికి కృషి

మొదటిపేజీ తరువాయి..

ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు క్లశెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘురాంరెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..

దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్దాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిష్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు.

దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ÷లంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు కడియం శ్రీహరి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పెద్దగా సంబంధాలు ఉన్నాయని జాతీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏం అభివృద్ధి జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతే కేసిఆర్ తేలికగా తీసుకున్నారని పిల్లర్లు కూలిన తర్వాత నీటిని ఎలా నింపుతారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద కుర్చీలో కూర్చుని నీటిని నింపుతారా అని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. హరీష్ రావు రాజీనామా ఓ డ్రామా ఆర్టిస్ట్ అని ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ మాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పిన హరీష్ రావు.. ఇప్పుడు రైతు రుణమాఫీ కాకుండా అనేక అంశాలను చేర్చడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బ్రతకాలంటే బీజేపీకి ఓట్లు పడకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బలైంది ఎవరు.. కేసీఆర్ ఆదేశాలు లేకుండా ఫోన్ టాపింగ్ జరిగిందా అని కడియం శ్రీహరి ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

# మా పథకాలు అమలు చేయకుండా చతికిల

మొదటిపేజీ తరువాయి..

ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు పూర్తయ్యే సమయంలో ఆమరణ దీక్షకు పూనుకుని కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో తేలాలని ఆనాడు దీక్షకు పోతే ఖమ్మం జైల్లో వేశారు. మీరంతా ఉప్పెనలా ఉద్యమించారు. చివరకు కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణలో పాలమూరు నా గుండెల్లో ఉంటది. ఈ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించుకున్నాం. ఆ గౌరవం చరిత్రలో మహబూబ్‌నగర్‌కు ఉంటది అని కేసీఆర్ తెలిపారు. కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను కోడి పిల్లలను సాదుకున్నట్టు పదేండ్లు గులాబీ జెండా కింద సాదుకుని, బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం. 50 ఏండ్లు కాంగ్రెస్, టీడీపీ పాలన ఉంటే పాత మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..? ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి బీఆర్ఎస్ రాజ్యంలో. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు పిలిపించుకుని బస్సులో గద్వాలకు ప్రయాణించాను. వలసలు పోయినా పాలమూరు ఎట్లుందో చూడాలని 200 కి.మీ. బస్సులో వెళ్లాను. చాలా ఆనందం, సంతోష పడ్డాను. వరికోతలు, ధాన్యపు రాశులు చూస్తే ఆనందం కలిగింది. నా పాలమూరు ఇంత బాగైందని సంతోష పడ్డాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మొన్న అడ్డగోలు హామీలిచ్చి దుష్ప్రచారాలు చేసి కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు అందరికీ వచ్చిందా..? ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 వచ్చాయా.? రుణమాఫీ అయిందా..? తులం బంగారం వచ్చిందా..? అమ్మాయిలకు స్కూటీలు వచ్చాయా..? వరికి రూ. 500 బోనస్ వచ్చిందా..? చివరికి వస్తే ఎండింది ఎండంగ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెడితే కొనే దిక్కు లేదు. వానలకు తడిసిపోతుంది తప్ప కొనే దిక్కు లేదు. ఈ ప్రభుత్వం పరిస్థితి ఇది. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఒక్క ఏడాదిలోనే కరెంట్ 24 గంటలు ఇచ్చాం. రెప్పపాటు కరెంట్ పోలేదు. కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ పోతుంది. బావుల కాడ తేళ్లు, పాములు కడుతున్నాయి. ఇప్పటి వరకు 225 మంది రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు కరెంట్ షాకులతో, పాములు కరవడంతో చనిపోయారు. ఈ బాధ ఎందుకు వచ్చిందో ఆలోచన చేయండి. కేసీఆర్ పెట్టిన పథకాలు ఇవ్వాలి కదా.. కొత్తగా గడ్డపార పెట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం, మంత్రులు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారు. కానీ రోజుకు పది సార్లు పోతుంది. ఇవాళ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే కరెంట్ పోయింది. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని తీసేశారా అని అడిగాను. ఒక్కసారి కాదు.. రోజుకు పదిసార్లు పోతుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ పరిపాలన.. మీరంతా కళ్లారా చూస్తున్నారు. బ్రహ్మాండంగా మిషన్ భగరీథతో ఇంటింటికి నీళ్లు అందించాం. ఇప్పుడు బోర్లు ఎందుకు వేస్తున్నారు..? నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయి.? బిందెలతో ఆడబిడ్డలు కనిపిస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తది.. ఇందులో ఏం అనుమానం లేదు.. రంది పడాల్సిన అసవరం లేదని కేసీఆర్ తేల్చిచెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలుపును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోటీలు అడుకుంటా. నీ పేగులు తీసి మెడలు వేసుకుంటా. ఆఖరికి వస్తే నీ ముడ్డి మీద చెడ్డి కూడా గుంజుకుంటా.. ఇది సీఎం మాట్లాడే భాషేనా..? ఇది ధర్మమేనా..? తెలంగాణ సాధించిన వ్యక్తిని, ఇన్నేండ్లు పోరాటం చేసిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగా చేసిన వ్యక్తిని, మంచినీళ్లు, సాగు నీళ్లు, కరెంట్ కోసం తండ్లాడిన వ్యక్తిని.. నన్ను ఫ్టటుకుని ఇన్ని మాటలు అనొచ్చానా..? ఇది ధర్మమేనా..?ఇదా మన తెలంగాణ గౌరవమా..? అని కేసీఆర్ నిలదీశారు. మీరే న్యాయం, ధర్మం చెప్పండి.. కర్రు కాల్చి వాత పెట్టండి.. ఎవరిని అందలం ఎక్కించాలో నిర్ణయించేది మీరే.. ఆ శక్తి ఉన్నది మీ దగ్గర. ధర్మాన్ని గెలిపించండి.. బీఆర్ఎస్ గెలిపించండి. మళ్లా మన గవర్నమెంటే వస్తుంది.. ఇది గ్యారెంటీ. ఎక్కడ పోయినా నా బస్సును కదలనివ్వడం లేదు. కచ్చితంగా జనం మారిపోయారు.. అర్థమైపోయింది. ఈ ప్రభుత్వానికి చురక పెట్టాలని, బలుపు దించాలని ప్రజలు ఉన్నారు. ఏం అనుమానం లేదు మన ప్రభుత్వమే వస్తుంది. అన్ని బ్రహ్మాండంగా చేసుకుందాం. రంది పడాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ వెంట ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీమంత్రి నాగం జనార్ధన్ రెడ్డిలు ఉన్నారు.

## ఎన్నికల కోడ్ తరువాత నిరుపేదలకు ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లుగానే వంశీని కూడా గెలిపిస్తే ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తానన్నారు. రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చిన గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పత్తిపాక రిజర్వాయర్

పూర్తి చేయకుంటే 2028 లో ఎలక్షన్లలో నిలబడనని ప్రకటించారు. రుణమాఫీ ఆగస్టు 15 వరకు అమలు చేస్తామంటే హరీశ్ రావు దొంగ నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. అన్ని హామీలు నెరవేర్చితేనే రిజైన్ చేస్తానని మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేయకుంటే 2028 లో ఎలక్షన్లలో నిలబడనని లక్ష కోట్లతో కట్టిన మేడిగడ్డ కుంగిపోయిందని అవే పైసలను సంక్షేమ పథకాలకు పెడితే పేదలకు లబ్ది చేకూరేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో ప్రజాధనం వృథా అయిందన్నారు. తమను అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. కాంగ్రెస్? సంక్షేమ పథకాలు అమలు చూసి భయపడుతున్నారన్నారు. అభివృద్ధిలో ఇప్పటివరకు జస్ట్ ట్రైలర్ మాత్రమే చూపెట్టామని, ముందు ముందు 70ఎంఎంలో చూపిస్తామన్నారు. ప్రజలకు సేవ చేస్తానని నమ్మి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్? తరపున పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తనను మంత్రి శ్రీధర్? బాబే నిలబెట్టారని వంశీకృష్ణ అన్నారు. తనను గెలిపిస్తే నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాల కోసం పోరాడుతానని చెప్పారు. తనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. సర్పంచ్ నుంచి స్పీకర్ స్థాయికి ఎదిగిన శ్రీపాదారావును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ లో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ సంస్థలు, ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. .కాంగ్రెస్ హయాంలోనే రైతులు మేలు జరుగుతుందన్నారు. సేవ చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని సూచించారు.

## రాగల ఐదురోజుల పాటు వడగాలులు

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితులు ఏర్పడుతాయని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి,

నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఏర్పడుతాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో తేమ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అలాగే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం నుంచి బుధవారం వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు,

## గుడిలో తవ్వకాలు జరపిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

– సుందిళ్ల మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాజ్యోతి ఏప్రిల్ 27(చెన్నూరు)

వేల ఏండ్ల చరిత్ర కలిగిన పురాతన కాలం నాటి శ్రీగట్టు మల్లన్న స్వామి ఆలయంలో గత నాలుగు అయిదు రోజుల క్రితం గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ సంఘటనా స్థలానికి సమీక్షించి అన్నారు. గుప్త నిధుల కోసం శివలింగాన్ని తవ్వగా ఇది

గమనించిన గ్రామస్తులంతా ఇట్టి విషయాన్ని పూజారి మరియు ఈవోకి తెలుపగా ఈవో పోలీసులకు, గ్రామ ప్రజలకు, సంబంధిత అధికారులకు సమాచారం అందించకుండా రహస్యంగా శివలింగాన్ని యధా స్థానంలో ఏర్పాటు చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని, గుప్త నిధుల తవ్వకాలలో ఆలయ ఈవో తో పాటు పూజారి హస్తం కూడా లేకపోలేదని, ఈవోని వెంటనే విదుల నుండి శాశ్వతంగా తొలగించి ఆలయ పూజారిపై చర్యలు తీసుకోవాలని మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మీసాల తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు సుందిల్ల గట్టయ్య, మీసాల రాజకుమార్, మీసాల హరీష్, మీసాల జశ్వంత్, సుంకరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే వేడుకలను జయప్రదం చేయండి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 27, ( ప్రజాజ్యోతి ):–

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1 న నిర్వహించు మేడే వేడుకల్లో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మే డే వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ అన్నారు. ఈ

సందర్భంగా ఆర్కెపి ఓసిలో 138వ మే డే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో దేశంలోని నియంతృత్వ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడమే ప్రధానమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కుటమికి మద్దతుగా నిలవడం ద్వారా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, లేకుంటే రానున్న రోజుల్లో ఏలాంటి ప్రభుత్వ రంగ సంస్థలు లేకుండా చేస్తారని అన్నారు. కార్మిక వర్గం మేలుకొని మనవ హక్కులు కాపాడు కోవడం కోసం ఐకమత్యంతో మేడే విజవంతం చేసి ప్రభుత్వానికి గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఇప్ప కాయల లింగయ్య, రాజేశ్వరరావు, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి బాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను భారీ మెజారిటీ తో గెలిపించండి

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )

అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ

శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్, రూరల్, మండలంలోని పెద్ద మాలె బోరిగాం, చిన్న మాలె బోరిగాం, ధర్మగూడ , కెబి కాలనీ, చించుఘాట్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణక్కతో కలిసి ఎన్నికల ప్రచారం చేసారు. అందులో భాగంగా గిరిజన గూడేల్లో తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఆత్రం సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ దామోదర్ రెడ్డి, సెడ్మకి ఆనంద్ రావ్,భూపెల్లి శ్రీధర్, రాము పటేల్, శ్యామ్ రావు పటేల్, సెడ్మకి భీం రావు, మెస్రం నాగోరావ్, కుంరం రాజు పటేల్, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, నలిమెలి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మే డే ఉత్సవాలను విజయ వంతం చేయండి

ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)

మే 1 న ఉత్సవాలను కార్మికు లు అందరూ పాల్గొనాలని, కార్మికుల దినోత్సవం ను విజ యవంతం చేయాలని ఏఐటీ యూసీ జిల్లా సహాయ కార్యద ర్శి కల్లెపెల్లి గంగయ్య కోరారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ కార్మికులు మే డే గోడ పత్రులను విడుదల చేశా రు. దీనికి ముఖ్య అతిథిగా ఏ ఐ టీయూసీ జిల్లా సహాయ కా ర్యదర్శి కల్లెపెల్లి గంగయ్య హాజ రయ్యారు. వచ్చే నెల ఒకటి న 138 వ మే డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కా ర్మికులకు పిలుపునిచ్చారు. సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఇచ్చోడ మండల కమిటీ ఆధ్వ ర్యంలో ఈ వాల్ పోస్టర్లు విడు దల చేశారు. ఈ కార్య క్రమంలో హమాలి ముఖద్దం ఏం రాజేంద ర్, కార్మికులు ఏ లక్ష్మణ్, ఎం వెంకటేష్, ఏం వినోద్, వన్నెల లక్ష్మణ్, లక్ష్మణ్ గసగంటి మహే ష్, మచ్చ నరేష్, సాయి మచ్చ, నరసయ్య తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజల సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 27, ( ప్రజాజ్యోతి ):– బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ఎన్నికల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజల సేవకుడిగా మీ ముందుకు వస్తున్నని ఆశీర్వదించండని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ సుదీర్ఘమైన చరిత్ర కలిగిన పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి బిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన అనంతరం 60 సంవత్సరాలలో పరిష్కారం కానటువంటి జఠిలమైన సమస్యలకు పరిష్కారం చూపించిందీ బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరదిలో నాలుగు అవకాశాలు ఉంటే మూడు ఒకే కుటుంబం రిజర్వేషన్ వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. టెట్ పరీక్ష ఫీజ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం 200 నుంచి వెయ్యి రూపాయలకు పెంచిందని దుయ్యబట్టారు.ప్రభుత్వ ఉద్యోగులకు మభ్యపెట్టి ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామని ప్రకటించి రెండు మూడు నెలలుగా జీతాలు చెల్లించలేని డిపార్ట్మెంట్స్ ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో నిలకడ లేని వివేక్ కుటుంబం చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని ప్రశ్నించారు. కాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అనంతరం చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి గడచిన నాలుగు నెలలుగా ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్త హామీలతో ప్రజలను మభ్య పెడుతుందని అన్నారు. పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలని, నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ గతంలో ఆంధ్రాని తెలంగాణలో బలవంతంగా కలిపిందని, 1969 తెలంగాణ ఉద్యమంలో 369 విద్యార్థులను బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్ 2004 లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, మహిళలకు 2500 రూపాయల పెన్షన్, జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి రెండు లక్షల ఉద్యోగాలు,పెన్షన్ 4 వేల రూపాయలు, కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అదనంగా ఇస్తున్నందుకు ఓటేయాలా అని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.కేసీఆర్ ది కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ పెద్దలు ఒకే పార్లమెంటు నియోజకవర్గంలో వివేక్, వినోద్ ఇద్దరికి ఎమ్మెల్యేలు ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వివేక్ కొడుకుకు టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన కదా, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీలో వేరే దళితులు లేరా అని ప్రశ్నించారు. దేశం మొత్తం ఫ్యాక్టరీలు పెట్టిన వివేక్ కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎందుకు పెట్టలేదని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గంలో యువకులకు 45 వేల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. చెన్నూరు మేనిఫెస్టోలో చెప్పిన అగ్రికల్చర్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఫ్యాక్టరీల ఏర్పాటు ఏమయ్యాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు చేయబడిన స్పెషల్ డెవలప్మెంట్ నిధుల జీవోలని ఆపి పనులు నిలిపివేశారని, 1658 కోట్లతో ఏర్పాటు చేయనున్న చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని,ఎంపీ టికెట్ తెచ్చుకున్న వివేక్ చెన్నూరు అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు.బసంత్ నగర్ లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని బిజెపి పార్టీతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ సింగరేణి గనులను సింగరేణి కేటాయించకుండా వేలంపాటలో పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పారని, తెలంగాణ అభివృద్ధి కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గెలవాలన్నారు. సింగరేణి సంస్థలో 26 సంవత్సరాలు పనిచేసిన కార్మికుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజార్టీతో ఆశీర్వదించలని అన్నారు. ఇప్పుడు జరిగే పోటీ తెలంగాణ ఛాంపియన్ బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ వ్యతిరేక పార్టీలైన కాంగ్రెస్ బిజెపికి మధ్య పోటీ జరగబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ శాసనసభ్యులు మంచిర్యాల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ ఇంచార్జ్ గాండ్ల సమయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, రాజా రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 138 వ మేడేను జయప్రదం చేయండి

చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుదాం.

ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న కార్మిక వర్గానికి పిలుపు.

నిర్మల్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి )

శనివారం రోజు మామడ మండల్ న్యూ సాంగ్వి లో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మేడే కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్నమాట్లాడుతూ దేశంలో మోడీ పాలన కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరంగా నా మారింది నీ ,పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వేసే విధంగా మోడీ పాలన కొనసాగుతున్నది. అందులో భాగంగానే కార్మిక చట్టాలను సభవించి 44 కోడ్లుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్పోరేటు బహుళ జాతి సంస్థలకు అనుకూలంగా మోడీ కార్మిక వర్గ చట్టాలను తయారు చేసింది. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే కార్మిక సమ్మెలు కూడా జరగకుండా అత్యంత ప్రమాదకర నిర్ణయాలు రాబోతున్నాయి. చికాగో అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పని విధానానికి తిలోదకాలు ఇచ్చే విధంగా 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానాలు పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలు. ఈ విధానాలు బహుళ జాతి సంస్థల సంపదను వెట్టింపు చేసే విధానాలు తప్ప కార్మిక వర్గానికి ఉపయోగపడే విధానాలు కాదు. ఈ స్థితిలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సాధించుకునేందుకు, కార్మికుల

సమ్మె ఎనిమిది గంటల పని విధానం అమల్లో ఉండేందుకు కార్మిక వర్గ వింత పోరాడాలని పిలుపునిచ్చారు. మే డే అమరవీరులు అందించిన పోరాట స్ఫూర్తితో మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా బలమైన కార్మిక వర్గ పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కర పత్రాల ఆవిష్కరణలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భూమేష్ గురు చరణ్, వసంత ,జనార్ధన్ ,లక్ష్మి ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలి

138వ.మేడేను జయప్రదం చేయండి

ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్

నిర్మల్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే138 వ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు

జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమల మూతపడి కార్మికుల బజార్పపడి కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై కోర్టు తీర్పులను పక్కనపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు వడిగట్టిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. కులం పేరుతో మతం పేరుతో రాముడు దేవుడి మందిరాల పేరుతో ప్రజల్ని మరొకసారి మోసం చేయడానికి అనేక మాయ మాటలు చెబుతూ మన ముందుకు వస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన బిజెపి నరేంద్ర మోడీ మాటలు ప్రజలు కార్మికులు రైతులు నమ్మవద్దని అన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యత పై దాడి చేస్తుందన్నారు కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రవేటీకరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, నాయకులు మాలావ త్ జివింధ్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గోనె స్వామి, నాయకులు కు దుదుల రాజేశ్వర్, గూట్ల ప్రసాద్ మాన్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి గోడం నగేష్ నా మినేషన్ ను తిరస్కరించాలి

ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)

ఎన్నికల కమిషన్ నియామవళి కి అనుగుణంగా బీజేపీ అభ్యర్థి గొడెం నగేష్ నామినేషన్ పత్రా లను దాఖలు చేయలేదని, వెం టనే

ఆయన నామినేషన్‌ను తి రస్కరించాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివా సరెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం కలెక్టరేట్ వ ద్ద ఆయన మీడియాతో మా ట్లాడారు. గొడెం నగేష్ తన కు టుంబ సభ్యుల ఆస్తుల వివరా లను పొందుపర్చలేదని ఆరో పించారు. ఆ ఖాళీని పూరించ కుండా వదిలేశారని అన్నారు. ఎన్నికల అధికారులు స్పందిం చి వెంటనే ఆయన నామపత్రా లను తిరస్కరించాలంటూ డి మాండ్ చేశారు. అధికార యం త్రాంగం నిబంధనలకు అనుగు ణంగా వ్యవహరించాలని, ఏ రాజకీయ పార్టీలకు అనుకూ లంగా ఉ ండకూడదని అన్నా రు. ఈ విషయమై ఇప్పటికే తమ అధిష్టానం దృష్టికి తీసు కెళ్లామని, అవసరమైతే ఈ వి షయంలో న్యాయ పోరాటం చేయడానికి సైతం సిద్ధమని స్పష్టం చేశారు. దీనిపై జిల్లా ఎ న్నికల రిటర్నింగ్ అధికారి, కలె క్టర్ తక్షణమే స్పందించాలం టూ విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నాయకు లతో కలిసి ఆందోళన చేపట్టా రు. బీజేపీ అభ్యర్థి నామపత్రం దాఖలుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ అధి కార దుర్వినియోగం అంటూ ఆరోపించారు. న్యాయం కోసం ప్రజా కోర్టులో తేల్చుకుంటామ ని స్పష్టం చేశారు. ఈ కార్య క్ర మంలో బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడే గజేందర్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు, జైనథ్ జడ్పీటీసీలు గోక వెంకట్ రెడ్డి, అరుంధతి వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని గార్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

నేరడిగొండ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి ):

పార్లమెంట్ ఎలక్షన్ ఓటర్లకు సౌకర్యల కల్పనలో భాగంగా మండలంలో నూతన పోలింగ్ స్టేషనులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల అధికారి

ఎమ్మార్వో సంతోష్ రెడ్డి తెలిపారు, సవార్గం లో ఒక కేంద్రం,ప్రత్యేకించి (పీవీటీజీ) ల కొరకు చించోలి గ్రామంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చడం జరిగిందని అన్నారు, అనంతరం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఓటు యొక్క అవశ్యకత ప్రజాస్వామ్యం పై విశ్వాసం విలువల గురించి ఎటువంటి జాతి,కుల, లింగ, భేద,భాష,ఒత్తిడి లకు గురికాకుండా నిర్భయంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేపట్టారు,ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెక్టోరియల్ అధికారి వెంకటరమణ,మండల అభివృద్ధి అధికారి రాజ్ వీర్, ఎంపీ ఓ లక్ష్మణ్, డిప్యూటీ తాసిల్దార్,భూష మహేష్, ఆర్ఐ నాగవరావు, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి,పంచాయతీ కార్యదర్శి రవికిరణ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు జంగు, మహేందర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఎగరడం ఖాయం

నేరడిగొండ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):

అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ నేరడిగొండ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, మథుర నగర్,హనుమాన్ కాలనీ లలో బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లే

సంతోష్ సింగ్, ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ప్రచారంలో బీజేపీ పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ బిజెపి పార్టీ అంత్యోదయ లక్ష్యంతో పనిచేస్తోందని అట్టడుగు స్థాయికి కూడా ప్రభుత్వ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తుందని వివరించారు, నరేంద్రమోడీ ప్రధాని అయినప్పటి నుండి ఒక రోజు కూడా సెలవు తీసుకోకుండా 18గంటలు దేశ అభివృద్ధికోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. గత పదేళ్ళలో ఒక్క అవినీతి మచ్చ అంటకుండా నీతి నిజాయితీతో పాలనను ప్రజలకు ఒక ప్రధానమంత్రి గా కాకుండా ప్రధాన సేవకునిగా అందిస్తున్నారని గుర్తుచేశారు. మళ్ళీ కేంద్రంలో, అదిలాబాదులో బీజేపీ జెండా ఎగరడం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాఘవులు, రాజశేఖర్, సీనియర్ నాయకులు నారాయణ,పరుశురాం,సురేష్,శంకర్,మహేందర్ రెడ్డి, కమల్ సింగ్, నరేందర్, గంగాధర్,శంకర్, కృష్ణ, భీం రావ్, రాజేశ్వర్, భూమేష్,లక్ష్మణ్, శ్రీను, దేవ్ రావ్, జమీర్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రెండు సెల్ ఫోన్ రికవరీ చేసిన క్రిష్ణా పోలీసులు

బాధితులకు ఫోన్లు అప్పగించిన కృష్ణ ఎస్సై ఎంఏ నవీద్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం ముడుమాల్ గ్రామానికి చెందిన పూజారి ఆనంద్ మరియు రాయచూర్ కి

చెందిన శరణబసవ అనే వ్యక్తులు తమ సెల్ ఫోన్లు పోగొట్టకపోవడంతో క్రిష్ణా పోలీసుల సహాయంతో సిఈఐఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోగా క్రిష్ణా పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవరి చేయడం జరిగింది. రికవరీ చేసినటువంటి ఫోన్లను కృష్ణ ఎస్సై ఎంఏ నవీద్ బాధితులకి మొబైల్ ఫోన్ల ను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఎంఏ నవీద్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ ను www.ceir.gov.in వెబ్సైట్లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## వర్నె కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ ఎన్నిక

దేవరకద్ర, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అడ్డాకుల మండల ఎస్సీ సెల్

అధ్యక్షులు మునగాల హనుమంతు ఆధ్వర్యంలో శనివారం వర్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ సెల్ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా శాంతయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండన్న, కార్యదర్శిగా పెద్ద మన్యం, కోశాధికారిగా చిన్నపాగు మన్నెం, సలహాదారులుగా రాజు, మహేందర్, మన్యం, నరేందర్, శ్రీనివాస్, చంద్రయ్య,లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంగారయ్య, మండల ఉపాధ్యక్షులు రామన్న పాల్గొన్నారు.

## అక్రమంగా ప్లాట్ ఆక్రమించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

దేవరకద్ర, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) అక్రమంగా తన ప్లాట్ ఆక్రమించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వెంకటేష్ తెలిపారు. అడ్డాకుల మండలం బలిదుపల్లి గ్రామానికి చెందిన సత్య రెడ్డి దగ్గర 1982 సంవత్సరంలో మా తండ్రి

ఎరుకల గంగన్న(ఎస్టీ)రెండు గుంటల భూమిని కొనుగోలు చేశారని, ఆ స్థలంలోనే 20 సంవత్సరాలుగా గుడిసె నిర్మించుకొని పందుల దొడ్డి ఏర్పాటు చేసుకుని కుటుంబ సభ్యులతో జీవించే వారమని తెలిపారు. కాలక్రమేన గుడిసె కూలిపోవడంతో అదే గ్రామంలో వేరే స్థలంలో ఇల్లు నిర్మించుకుని ఉన్నామని, సత్యారెడ్డి ఆ స్థలం నాది అంటూ శుక్రవారం జేసిబీతో అక్రమంగా తన ప్లాట్ లో ఉన్న రాళ్ళు, కంప చెట్లను తొలగించారని, ఈ విషయం గురించి అడ్డాకుల తహసిల్దార్, జిల్లా కలెక్టరుకు గతంలో ఫిర్యాదు చేశానని, తనకు న్యాయం చేయాలని శనివారం అడ్డాకుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వెంకటేష్ తెలిపారు.

## వంశీచంద్ రెడ్డిని గెలిపించండి

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అడ్డాకుల మండల పరిధిలో వర్నే, ముత్యాలం పల్లి, పొన్నకల్ గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, డిసీసీ కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, ఎంపీపీ నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల నర్సింలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే 5 రోజులు ఎండ తీవ్రత వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 27 : జిల్లాలో వచ్చే ఐదు రోజులు తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్ళరాదు అన్నారు. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపీలు,రుమాలు పెట్టుకోవాలని, గొడుగులు సైతం వినియోగించాలన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచి నీటిని తాగాలని సూచించారు. వేసవిలో అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయకూడదని,ఒకవేళ వెళ్లాల్సి వచ్చిన తెల్లవారుజామున బయలుదేరేలా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. నలుపు,ముదురు రంగు, మందంగా ఉండే దుస్తులు కాకుండా తెలుపు,లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి అన్నారు.కాఫీలు టీలను ఎక్కువ వేడి

సమయంలో తాగరాదని, మజ్జిగ,కొబ్బరి బోండాలు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని తెలిపారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలన్నారు.వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు.వీరికి చికిత్స అందించేందుకు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే కాక తాగునీరు,ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. వృద్ధులు ఎండతో ఇబ్బంది పడకుండా నీడ పట్టునే ఉండేలా చూసుకోవాలని వివరించారు.

## 114 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 27 : జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజక వర్గం,శాంతి నగర్ పట్టణము లో ఒక ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినట్లు

పోలీస్ లకు నమ్మదగిన సమచారం రాగ, శాంతి నగర్ పోలీసులు రైడ్ చేసి 221 సంచులలో 114 క్వింటాల(62 క్వింటాలు రైస్ , 52 క్వింటాలు నూకలు) పిడిఎస్ రైస్ ను గుర్తించి సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. వివరాలలోకి వెళ్తే శాంతి నగర్ పట్టణము లోని కోయిల దిన్నే రోడ్డు నందు ఒక ఇంట్లో ప్రభుత్వం పేదలకు పంచే పిడిఎస్ బియ్యం ఉన్నట్లు నమ్మదగిన సమచారం రాగా శాంతి నగర్ సి.ఐ కె.ఎస్ రత్నం ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ తన సిబ్బంది తో కలిసి ఆ ఇంటి పై రైడ్ చేసి,పిడిఎస్ బియ్యం ను గుర్తించడం జరిగింది.వాటిని పరిశీలించగా 117 సంచులలో 62 క్వింటాలు పిడిఎస్ బియ్యం ను,104 సంచులలో 52 క్వింటాల పిడిఎస్ బియ్యం నూకలు (మొత్తం 221 సంచులు,114 క్వింటాలు) ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమాని తెలుగు భాస్కర్ ను గుర్తించి అట్టి రైస్ ను సీజ్ చేసి నిందితుడి పై శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా లో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం జరిగిందని,పిడిఎస్ రైస్ అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం తో పాటు అందుకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లారాధని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.

## పాలమూరు ను గోస పెట్టి ముసలి కన్నీరు ఎందుకు? ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాలమూరును గోస పెట్టి ఇప్పుడు ముసలి కన్నీరు ఎందుకు కారుస్తున్నావు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. శని వారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు తెలంగాణ ఉద్యమాన్ని బ్రతికించడమే కాదు కెసిఆర్ కు రాజకీయ బిక్ష కూడా పెట్టిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి అయినటువంటి కేసీఆర్ తనకు బిక్ష పెట్టిన పాలమూరును తుంగలో తొక్కి, పాతిక లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ని నిర్వీర్యం చేసి, కాలేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు పెట్టి మొదటి ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ఏ కృష్ణ నది నీరు కోసం అయితే ఉద్యమాలు జరిగాయో, ఏ పోతిరెడ్డిపాడు కోసం పాలమూరు ప్రజలు గొంతెత్తి తెలంగాణ రాష్ట్ర రైతులు నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారో వాటన్నింటిని కాదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడి మన పాలమూరు ప్రజలను నిలువునా మోసం చేశారని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, సిజె

బెనహర్, ఐ ఎన్ టి యు సి రాములు,లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృషభరాజల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ):

శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వృషభరాజ బండలాగుడు పోటీలను వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ సందర్భాల్లో గ్రామాల్లో నిర్వహించే బండలాగుడు పోటీల కార్యక్రమంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుందని, బండలాగుడు పోటీలు ప్రత్యేక ఆకర్షణగానిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సీతారామ లక్ష్మణులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ కాంగ్రెస్ నాయకులు సత్య శీలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివన్న,ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగ శేషు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీరు,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కోదండం, వార్డు నెంబర్ వెంకటయ్య,బుచ్చన్న నాయక్,మెకానిక్ శంకర్, మేస్త్రి శివ, కొంకలి కృష్ణయ్య, ధన్వాడ నాగరాజు ,పార్థసారథి,ఉప్పరి యాదగిరి,తెలుగుబాలయ్య, శివాలు, కిషోర్ ,శివుడు వెంకటేష్,అనంతరాములు వెంకట్ రెడ్డి,మల్లేష్, వెంకటేష్, రవి,శంకరయ్య,కోదండం, చరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు బాధ్యతను గుర్తించుకునేందుకు మెగా ర్యాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటరుకు తన బాధ్యతలను గుర్తుచేయడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచనల మేరకు వనపర్తి జిల్లాలో మెగా ర్యాలి నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు.ఏప్రిల్ 29వ తేదీన సాయంత్రం 5.30 నుండి దాదాపు 5000 మందితో మెగా ర్యాలీ నిర్వహించేందుకు అనుసరించాల్సిన వ్యూహం పై శనివారం ఉదయం తన ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5.30 నుండి మూడు ప్రాంతాల నుండి ఏక కాలంలో 3 ర్యాలీలు ఏర్పాటు చేయాలని మూడు ర్యాలీలు సాయంత్రం 6.00 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కలిసే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం నుండి ఒక ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి ఒక ర్యాలీ, టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుండి మరో ర్యాలీ ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు వాటికి సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులతో ఈ మెగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఒక్కో ర్యాలీలో కనీసం 2000 మంది ఉండాలని ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది,లబ్ధిదారులు వారి వారి సంప్రదాయ వేషధారణతో ర్యాలీ లో హాజరు కావాలని సూచించారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని అదే సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి పారదర్శక ఎన్నికల నిర్వహణకు సహకరించే విధంగా ప్రజలను అవగాహన కల్పించాలనేది ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఏప్రిల్, 29వ తేదీన ఓటరు చైతన్య శోభాయాత్ర పేరుతో మెగా

ర్యాలిని ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు వారి శాఖల సిబ్బందితో పాటు లబ్ధిదారుల సమీకరణ కై బాధ్యతలను అప్పగించారు.ర్యాలీకి రోడ్డు భద్రత బందోబస్తు చేయాల్సిందిగా డిఎస్పీ వెంకటేశ్వర్లు ను సూచించారు. కనీస మౌలిక వసతుల ఏర్పాటు కొరకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కవులు కళాకారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ ఓటరు చైతన్య శోభాయాత్ర లో స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

## 5 గ్యారంటీల మేనిఫేస్టో కార్డులను అందజేసిన జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 27 : గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు పార్లమెంటు ఎన్నికలలో మేనిఫేస్టో లో భాగంగా ప్రవేశపెట్టిన 5 గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ,జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ చేతుల మీదుగా మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ అందుకున్నారు. అనంతరం సరితమ్మ

మట్లాడుతూ,గత ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసిందో రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అయితే జరిగే అభివృద్ధిని ప్రజలకు తెలిపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధంగానే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్నెందుకు గాను ప్రతి కార్యకర్త గ్యారంటీ కార్డు లతో ఇంటికి తిరిగి ప్రచారం చేయాలని సరితమ్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఇసాక్,మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు,దౌదర్ పల్లి గోపాల్ వర్మ,నంబర్ నర్సింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ తనిఖీల్లో రూ.4,83,900 లు సీజ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 27 : లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో శనివారం రూ.4,83,900 లను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి

అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.మనోపాడ్ మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.1,00,000 లు, ఐజ పట్టణం లో మేడికొండ క్రాస్ రోడ్డు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో రూ.69,500లు, ధరూర్ మండల%శీ% నర్సన్ దొడ్డి చౌరస్తా దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో రూ.60,000 లు,రాజోలి లోకల్ లో చెపట్టిన వాహన తనిఖీలో రూ.102,000లు, గద్వాల్ రూరల్ పరిధిలోని జమ్మి చెడ్ లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.52,400లు,ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర చేపట్టిన వాహన తనిఖీలో రూ.100,000లు మొత్తం రూ.4,83,900లను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి,జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## దళితులంతా మోదీ వెంటే

బిజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.కాంతి కిరణ్

వనపర్తి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): నాగర్ కర్నూల్ పార్లమెంట్లో బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని, దానికోసం ఎస్సీలంతా మూకుమ్మడిగా బిజెపికి ఓటు వేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.కాంతి కిరణ్ పిలుపునిచ్చారు.శనివారం వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా సమ్మేళనం నిర్వహించారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్లో బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని,దానికోసం ఎస్సీలంతా మూకుమ్మడిగా బిజెపికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రత్యక్ష ఎన్నికలలో ఓడగొట్టిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్నాళ్లు అంబేద్కర్ కు ఈ దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వకుండా ఆ పార్టీకి సంబంధించిన నెహ్రూ,ఇందిరా గాంధీలకు భారతరత్న ఇచ్చుకుని అంబేద్కర్ కు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఆయనను అవమానించిందన్నారు.అంబేద్కర్ను అవమానించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దళితుల ఓట్లు వేయించుకొని దళితులను మోసం చేస్తూనే పప్పం గడుపుకుంటుందని ఆ పార్టీని వారు విమర్శించారు.అంబేద్కర్ జీవిత విశేషాలతో ముడిపడిన ఐదు ప్రాంతాలను మోదీ ప్రభుత్వం పంచ తీర్థాల పేరుతో భవిష్యత్ తరాలకు అంబేద్కర్ గారి చరిత్రను అందించడం కోసం వాటిని అభివృద్ధి చేసిందని అదేవిధంగా పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి గౌరవించిన చరిత్ర బిజెపిదే అన్నారు.ఈ దేశంలో 12 మంది దళితులకు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించి, దళితున్ని రాష్ట్రపతిని చేసిన దళిత పక్షపాతి నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అన్నారు.దళితులు అణగారిన వర్గాల ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి దళిత సమాజం మద్దతుగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.దళితుల స్థితిగతుల్లో మార్పు రావాలంటే అది బిజెపి మోడీ వల్లనే సాధ్యమవుతుందని ఈ ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ ప్రసాద్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని పార్లమెంటులోని దళితులందరికీ వారు పిలుపునిచ్చారు.ఈ యొక్క దళిత సమ్మేళనంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జలాల్ శివుడు బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి , జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ , సామెల్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, కురిమిద్ద యాదగిరి, నరసింహ కొయ్యల శ్రీనివాసులు విజయ్ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆగం చేయాలని చూస్తాండ్లు

### బిఆర్ఎస్ మండల నాయకులు

**మహాముత్తారం,ఏప్రిల్ 27. ప్రజాజ్యోతి:** పథకాల పేరుతో ప్రజలను ఆగం చేయాలని చూస్తున్నారని బిఆర్ఎస్ మండల నాయకులు అన్నారు.శనివారంమండలంలోని పోలారం ములుగుపల్లి గ్రామాలలో పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మండల నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటేసి పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈసందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ దే అని గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నామని,మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గతంలో మంత్రిగాఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు.పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని కొప్పుల ఈశ్వర్ కు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మహాముత్తారం మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి,సింగల్ విండో డైరెక్టర్లు అల్లావుద్దీన్, కంపే రాజయ్య, సీనియర్ నాయకుడు బొబ్బిలి వెంకటయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జి కొర్రల్ల శ్రీనివాస్, పోలారం ములుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర శ్రీకాంత్ గౌడ్, వేముల మధుకర్, ములుగుపల్లి మాజీ ఉపసర్పంచ్ మీనా బాపు గ్రామ రైతుబంధు అధ్యక్షులు పేరాల జగపతిరావు, దేవ దేవయ్య, విన్నపురం శంకర్, రాజమౌళి, చిర్ర సురేష్, కోర్రల్ల అనిల్, కొర్రల్ల మల్లయ్య, సమ్మయ్య, రాజయ్య, గాదే సారయ్య, ఓల్లాల సారయ్య, వేల్పుల ప్రభాకర్, బీసుల సంతోష్, పంగ మధుకర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నగదు స్వాధీనం చేసుకొన్నా పోలీసులు

**కొత్తగూడ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో సీఐ బాబురావు . కొత్తగూడ. గంగారం ఎస్సైలు దిలీపు రవికుమార్ వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్ష 37వేల 700 నగదును స్వాధీనం చేసుకున్న కొత్తగూడ పోలీసులుసంబంధిత డబ్బు రోడ్లకంటి అనిల్ రెడ్డి ఎంచగూడెం గ్రామానికి చెందిన వారీగా పోలీసులు తెలిపారు.పట్టుబడిన సొమ్ము కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ కు పంపిన పోలీసులు

## వాడగూడెం గ్రామంలో రక్తదాన శిబిరం

**వెంకటాపురం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం శనివారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వాడగూడెం గ్రామంలొ ఎంపీపీస్ స్కూల్ దగ్గర బెస్తగూడెం యువకులు చేయూత ఫౌండేషన్ వారిని కలిసి మా గ్రామంలో రక్తదాన శిబిరం పెట్టాలని కోరగా వెంటనే స్పందించి ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రి వారితో మాట్లాడారు.బ్లడ్ బ్యాంకులో కూడా రక్త కొరత ఉన్నందున సిబ్బంది కూడా వెంటనే స్పందించి వాడగూడెంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి ఏటూర్ నాగారం ప్రభుత్వాసుపత్రికి 11 యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగింది.బెస్తగూడెం యూత్ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసినందుకు చేయూత ఫౌండేషన్ తరపున ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం.సాయి ప్రకాష్,జనగం.ప్రభాకర్, వాడుగూడెం యూత్ అభినయ్,పవన్,సంతోష్, అనిల్,వెంకటేష్,ప్రశాంత్, నవీన్,రాజేష్,ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ మల్లీకాంబ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లగుట్టలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి ) :** చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో సేనర్జియా గ్రూప్ నిర్వాహకులు బ్రదర్ జీడీ జాన్, డాక్టర్ చిర్ర సుమన్ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ వైద్య శిబిరానికి చిల్పూర్ గుట్ట దేవస్థాన మాజీ చైర్మన్, పల్లగుట్ట వాస్తవ్యులు పొట్లపల్లి శ్రీధర్ రావు పాల్గొని మెడికేర్ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సేనర్జియా గ్రూప్ సేవలను ప్రోత్సాహిస్తూ 5వేల విరాళం అందించారు. రక్తదానం చేసిన వారికి అభినందన పత్రం బహూకరించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత బీపీ షుగర్, కంటి పరీక్షలు చేయించుకొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రజలకు ఆరోగ్య సలహాలు, సూచనలు చేసి ఉచితంగా మందులు అందించారు. మెడికేర్ హాస్పిటల్ ఎల్లప్పుడు కార్పొరేట్ వైద్యాన్ని సైతం అతి సామాన్యులకు అతి తక్కువలో అందించుటకు ముందుంటామని హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్స్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము, డాక్టర్ సురేష్, గ్రామ కార్యదర్శి బాబు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కొయ్యడ శోభారాణి, రత్నాకర్ రెడ్డి, వేల్పుల గట్టెష్, బత్తిని శ్రీను, మర్రి శ్రీధర్, శ్యామ్ సుందర్ రెడ్డి, జీడీ ఆనందం, వెంకట్రాజం, అశోక్ పాల్, గుర్రపు యేసు, పెండ్యాల రాజన్న, మార్కెటింగ్ టీమ్ సాయిరాం, విజయ్, వినయ్, సందీప్, ఆశ కార్యకర్తలు , సేనర్జియా గ్రూప్ సభ్యులు మహేందర్, ఉపేందర్, మోహన్, ఆంటోనీ, టిల్లు, తరుణ్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల సంతాపం..

**వెంకటాపురం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో తన చిన్ననాటి బాల్యమిత్రుడు కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు కుర్సం. శేషాచలం(ప్రధానోపాధ్యాయులు)పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు.శనివారం ఆయన బాల్య స్నేహితులు దశదినకర్మకు హాజరై శేషాచలం లేనిలోటు తీరనిదని తోటి మిత్రులైన,వలుస.రమేష్, శ్యామ.శ్రీనివాసరావు, పుల్లగుమ్మి. మురళీ మనోహర్,బొల్లె. శ్రీరామ్మూర్తి,తదితరులు పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా తన చిన్ననాటి మిత్రుడిని కోల్పోవడం చాలా బాధగా ఉందని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని స్నేహితుడి పట్ల సానుభూతి తెలిపారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి తోటి ఉపాధ్యాయులు, బంధుమిత్రులు,గ్రామస్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రం అభినందనీయం

*ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 27,** మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవనం నందు కీ. శే. కొత్తూరి రాంరెడ్డి (ఈనాడు ) విలేకరి , కి. శే. మాసు రాజన్న (సాక్షి )విలేకరి గార్ల స్మారకార్థం చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. సీనియర్ జర్నలిస్టులు కీ. శే కొత్తూరు రాంరెడ్డి, మాసు రాజన్నల స్మారకార్థం చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు.ఎండ తీవ్రతకు ప్రజల దాహర్తీచడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.ముందు ముందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తలపెట్టే కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,చింతల రమేష్ ముదిరాజ్, శృంగారపు రంగాచారి, విలేకరులు తదితరులు పాల్గొన్నారు

## విద్యా వార్షికోత్సవ వేడుకలు

**చిట్యాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్27,** మండలంలోని శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ రజిత ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య వార్షికోత్సవ వేడుకలను జరిపారు. వేడుకలకు హాజరైన సూపర్వైజర్ జయప్రద, డాక్టర్ నవత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకే తీసుకురావాలని ప్రైవేట్ పాఠశాలను ఆశ్రయించవద్దని అన్నారు. తద్వారా పిల్లలకు శారీరకంగా మానసికంగా ఆలోచన శక్తి మేధాశక్తి పెంపొందించుకొని ముందంజలో ఉంటారని తెలిపారు. వయసుకు తగిన బరువు ఎత్తు కలిగి ఉంటారని గర్భవతి దశ నుండి మూడు సంవత్సరాల వయసు వరకు చాలా కీలకమైన దశ అయినందున తల్లులందరు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ టీకాలు వేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం సర్టిఫికెట్స్ గ్రోత్ కార్డ్స్ ఎగ్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పిల్లలు తల్లులు పాల్గొన్నారు

# పోలీసు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి

* ఎన్నికల నియమవళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి
* జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలిసు కార్యాలయంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐలు,ఎస్సైలతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# నవతెలంగాణ విలేకరిపై దాడి...

* ప్రశ్నిస్తే దాడులు చేస్తారా...?
* దాడి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయాలి
* ఇనుగుర్తి జర్నలిస్ట్ సంఘం డిమాండ్

**ఇనుగుర్తి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** మండలానికి చెందిన నవతెలంగాణ విలేకరి గాడుదుల గణేష్ పై శుక్రవారం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, గండు అజయ్ కుమార్ చేసిన దాడిపై జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్త సేకరణకు వెళ్ళిన నవతెలంగాణ విలేకరి తన తోటి విలేకరులతో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను చర్చించుకుంటున్న సమయంలో కొట్టం చరణ్ రెడ్డి కలుగజేసుకొని దుర్భాషలాడం మొదలు పెట్టాడు.అంతే కాకుండా అదే రోజు రాత్రి యూత్ కాంగ్రెస్ నాయకులు గండు అజయ్ కుమార్ నవతెలంగాణ విలేకరికి ఫోన్ చేసి అయ్యగారి పల్లి గ్రామ సమీపంలో బంకు వద్దకు రావాలని పదే పదే విసిగించారు.విలేకరి వెళ్లనప్పటికి తాను ఉన్న ప్రదేశం తెలుసుకోని మరి వెళ్ళి దుర్భాషలాడుతు దాడికి పాల్పడ్డారు.దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి తనకు న్యాయం చేయలంటూ వారి ద్వారా ప్రాణహాని ఉందని విలేకరి పోలిసులకు ఫిర్యాదు చేయగ విచారణ జరిపి తప్పక చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వంశీధర్ తెలిపారు.

# ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

* జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** ప్రమాదంలో పడుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి సోమవారం హుస్నాబాద్ బస్ డిపోకు ఎదురుగానున్న బి.ఎల్. ఆర్ ఏ సి ఫంక్షన్ హాల్ లో జే.ఏ.సీ. ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డిఅన్నారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవ్వా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ సభను విజయవంతం చేయడానికి ప్రజాస్వామికవాదులు, నిరుద్యోగ యువత,రైతులు, కుల సంఘాల ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.దేశంలో 10 ఏళ్ల బిజెపి పాలనలో రైతులకు వ్యతిరేకంగా కార్పొరేటర్లకు అనుకూలంగా 3నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతులను చంపి రైతులను ఉసురు బోసుకున్నారు.ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు నింపి యువత భవితకు భరోసా కల్పిస్తామని చెప్పి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉపాధి లేకుండా చేసినారు.లిక్కర్ స్కాం వందల కోట్లలో జరిగితే బిజెపి ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో లక్షల కోట్ల స్కాంకు పాల్పడి అవినీతిని యతేచ్ఛగా కొనసాగిస్తుంది.బిజెపి 10 ఏళ్ల పాలనలో నిత్యవసర ధరలు, గ్యాస్,పెట్రోలు ధరలు పెరిగే మధ్యతరగతి ప్రజలు జీవితాలకు గుదిబండగా తయారైంది. ప్రపంచ దేశాలల్లో భారత రాజ్యాంగం కొనియాడబడుతుంటే బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు అన్నారు.

ప్రజావ్యతిరేక పాలన చేస్తూ ప్రజా స్వామ్యాన్ని ప్రమాదంలోకి తెస్తున్న బిజెపికి బుద్ధి చెప్పడా నికి రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రజలందరూ సిద్ధం కావాలని కోరుతూ 29న జరగబోయే సదస్సును విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్ర మంలో హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సాతురి వెంకన్న,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు,దళిత నాయకుడు సాతూరి చంద్రమౌళి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ఎండి అక్తర్, కాంగ్రెస్ నాయకులు సంతాజి, గోలి రాజేశ్వరరావు, గొర్రె మహేందర్, ఎర్రోళ్ల చైతన్య, ఎర్రోళ్ల సురేష్, అంబాల శ్రీకాంత్, అంబాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించాలి

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** పిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని కేశవాపూర్ అంగన్వాడి కేంద్రంలో ఆమె పిల్లల్ని పరిశీలించి వారి బరువును చూశారు. అనంతరం మాట్లాడుతూ వారి పౌష్టికాహారం అందిస్తూ, పిల్లలు ఆరోగ్యపరంగా దృఢంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఇనుగాల వసంత, శ్రీనివాస్, టీచర్లు, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టీడీపి ప్రధాన కార్యదర్శి సుందర్ వెంకన్న

**కేసముద్రం, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):**కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో టీడీపి ప్రధాన కార్యదర్శి సుందర్ వెంకన్న కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన వివేకవర్ధిని విద్యార్థులు

**కేసముద్రం, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ పూర్వ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో పాఠశాలకు చెందిన చెరుకు యశ్వంత్ 466, కే. రాజు 464, ఎం. సుప్రీంతేజ్ 464, ఎం. రాహిత్య వర్షిని 463, ఐ. అశ్విని 463, బి.నందన్ 462, ఎస్. ధనలక్ష్మి 461, ఎస్. ఆదిత్య 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పోతుగంటి శృతి 987 మార్కులు, ఎస్వీఎస్ శ్రీ చరణ్ 984, బి.రక్షిత 974, కే. వెన్నెల 971లతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి బిఆర్ఎస్ నాయకులు

**సంగెం, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి):** మండలంలోని ఎల్కూర్ రంగంపేట్ కు చెందిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, అధికారం ప్రతినిధి జనగం రమేష్ ఆధ్వర్యంలో శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం నాయకులు, ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతుల ప్రభాకర్, పెద్దగోని లక్ష్మీనారాయణ, ఉమ్మడి ఎశోబ్, బోనాల శ్రీనివాస్, భోగి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

## తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శం: తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)
బీఆర్ఎస్ పార్టీ 24వ వార్షికోత్సవాన్ని పార్టీ శ్రేణులు తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య బీఆర్ఎస్ జెండా ఎగరవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందని గుర్తు చేసుకున్నారు.అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేశారన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు.10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.కానీ దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాము కానీ ఇప్పటికీ కేసిఆర్ మీద నమ్మకం ప్రజలకు ఉందని కేసీఆరే మళ్లీ సీఎం కావాలని యావత్ తెలంగాణ రాష్ట్రం కోరుకుంటోందన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మళ్లీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓటమిపాలయ్యామని నిరాశ చెందకుండా పార్టీని ముందుకు తీసుకువెళ్తామన్నారు. తెలంగాణ సాధనలో అమరులైన వారి త్యాగం మరవలేనిది ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండా మోసిన కార్యకర్తలకు పాదాభి వందనం తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు,గౌడిచర్ల సత్యనారాయణ, మల్లెపాక వెంకన్న,తడకమళ్ల రవి, నాగమల్లు,గోపగాని శ్రీనివాస్,మల్లెపాక రాములు, వెంకటేష్, మల్లిఖార్జున్, మల్లేష్, గోపగాని వెంకన్న, కొండగడుపుల వెంకటేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్ కు జిల్లా పెరిక కులస్థులు మద్దతు -పెరిక కుల కార్పొరేషన్ సాధకులు ముత్తినేని వీరయ్య

## -నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని 80 వేల మంది పెరిక కులస్తులు మద్దతు

నిడమానూరు, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):
నాగార్జునసాగర్ నియోజక వర్గంలో విజయ సంకల్ప యాత్ర -2 కి ఘన స్వాగతం పలికిన పెరిక కులస్థులు, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజారిటీ రావాలని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్,వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, పెరిక కుల,కార్పొరేషన్ సాధకులు ముత్తినేని వీరయ్య అన్నారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు, వితంతువులు,వృద్దులు,ఒంటరి మహిళలు,ఫించన్ దారులు %డ% పెరిక కులస్థులు, సంక్షేమం%డ%ఓట్ల ప్రచారం శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోకి రాగానే నిడమనూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్, వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, పెరిక కుల,కార్పొరేషన్ సాధకులు ముత్తీనేని వీరయ్య కు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కి ముక్త కంఠంతో మద్దతు తెలిపారు. అనంతరం ఇండ్లకోటయ్య గుడెం పెరిక కులస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లడుతూ పెరిక కులస్థులు దశాబ్దాల కాలంగా చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేరికలకు అత్మ బందువు అయిందని అన్నారు .నల్లగొండ పార్లమెంట్ లో ఉన్న పెరిక కులస్థులు దాదాపు 80 వేల ఓట్లు కాంగ్రెస్ కీ మద్దతు తెలిపి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరుతున్నారు.
ఈ కార్యక్రమంలో పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్ రావు , మాజీ ఎంపీపీ, పెరిక కుల సంఘం రాష్ట్ర నాయకులు అంకతి వెంకట్ రమణ, నిడమనూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %డ% పెరిక కుల సంఘం నియోజక వర్గ ఇంఛార్జి అంకతి సత్యం, కుల పెద్దలు అంకతి కృష్ణయ్య, పోకల కృష్ణయ్య, కుల సంఘం మండల అధ్యక్షులు ఇండ్ల సత్యం, నాగేశ్వర్ రావు, అంకతి వేంకటేశ్వర్లు, బాల్తూ సైదయ్య, ఇండ్ల వెంకటయ్య, జానకి రాములు,రాము, తదితరులు,పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,27(ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని శనివారం మండలంలోని సుంకిశాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుంకిశాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాషిపాక రామన్న మాట్లాడుతూ..ఏప్రిల్ 27, 2001నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు

కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాద లచ్చయ్య, ఎడమ మల్లేష్ , మద్ది నాగేష్, పల్లపు శోభన్ బాబు, కొత్త గొల్ల శ్రీరాములు, మద్ది శ్రీనయ్య, బుడిగాపాక లక్ష్మయ్య , ఎల్లయ్య , భీమనపల్లి జంగయ్య, రాజు, దేవేందర్ ,కిరణ్ యాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పలు గడ్డివాములు దగ్ధం

నిడమనూరు,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):
నిడమనూరు మండలం మార్లగడ్డక్యాంపు పంచాయితీ పరిధిలోని మార్లగడ్డ తండలో ప్రమాదవశాత్తు గడ్డివాములు కాలి బూడిదైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సపావత్ స్వామి,దేపావత్ శ్రీను,దేపావత్ సూర్య,సఫావత్ మంగ్లా,సఫావత్ గోప, రైతులందరూ కలిసి గ్రామ శివారులో గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారు. అయితే వాటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది .దీంతో 6 గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ మంటలు అదుపుచేయలేకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వచ్చి మంటలు అదుపు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 3లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానిక ప్రజలు అధికారులకు సమాచారం అందించడంతో ఆర్ ఐ శశికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి పంచనామా నిర్వహించారు.స్థానిక ప్రజలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోని పరిహారం చెల్లించాలని పశువుల మేతకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు హైకోర్టు షాక్

## ఫోర్జరీ పత్రాలతో కాలేజీ అనుమతి పొందారని ఓయూ జాక్ నేత ఫిర్యాదు

## నాలుగు వారాలలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశం

## అప్పటి వరకు ఎలాంటి అనుమతులు రెన్యూవల్ చేయొద్దని ఏఐసిటిఈ , జె ఎన్ టి యు లకు ఆదేశాలు

కోదాడ టౌన్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి)
కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహకులు ఫోర్జరీ పత్రాలతో అనుమతులు పొందారని , దీనిపై తాను ఢిల్లీ లోని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ , హైదరాబాద్ లోని జె ఎన్ టి యు కి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని కోదాడకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి నాయకుడు డాక్టర్ భట్టు శ్రీహరి రాష్ట్ర హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ 8843/24 పై హైకోర్టు తీవ్రంగా స్పందించింది . ఫిర్యాదు దారుడు చేసిన ఆరోపణలపై ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ , హైదరాబాద్ లోని జె ఎన్ టి యు లు నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి నాలుగు వారాలలోగా తగు చర్యలు తీసుకోవాలని, అంత వరకు కళాశాలకు ఎటువంటి అనుమతులను పొడగించవద్దని కోర్టు తన ఆదేశాలలో పేర్కొంది . దీనికి సంబంధించిన

వివరాలు ఈ విధంగా ఉన్నాయి . కోదాడ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇతరుల భూమిని తనదిగా చూపడంతో పాటు , ఆర్డీఓ సంతకాన్ని ఫోర్జరీ చేసి నాలా కన్వర్షన్ సర్టిఫికెట్ పొందినదని దీనిపై చర్యలు తీసుకోవాలని ఓయూ జెఏసి నేత జె ఎన్ టి యు కి ఫిర్యాదు చేసాడు . దీనిపై యూనివర్సిటీ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడంతో వారు లెటర్ నెంబర్ : డిఏఎఫ్ఏ / కిట్స్ - డబ్ల్యుసీ / క్యూయు / కంప్లైంట్/ 2023 తేదీ 04-09-23 న నివేదిక ఇచ్చారు . ఈ నివేదికలో కళాశాల యాజమాన్యం తమదని

చెపుతున్న డాక్యుమెంట్ నెంబర్ 9307 / 2007 కు సంబంధించి యాజమాన్యపు హక్కుల పత్రాలతో పాటు , దీనికి ఆర్డీఓ ఇచ్చిన నాలా సర్టిఫికెట్లను సమర్పించడంలో విఫలమైందని పేర్కొన్నారు . సమాచార హక్కు చట్టం .

# రైతు రుణ మాఫీకి ఆగష్టు 15 దాకా గడువెందుకు..లికొల్లు

కోదాడ టౌన్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాల్లో నిజాయితీ లేదని, ఏరు దాటాక తెడ్డును తగలేసే కుట్రలు దాగి ఉన్నాయని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి తన నోటితోనే డిసెంబర్ 9న చేస్తానన్న రైతు రుణ మాఫీ చేయకుండా, ఆ తరువాత వంద రోజుల గడువు లోగా చేస్తానని నమ్మబలికి ఆమాటనూ నిలబెట్టుకోలేదని గుర్తు చేసారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు వల్ల రైతు రుణ మాఫీ ఆగిందని, ఆగష్టు 15 లోగా రుణ మాఫీ చేస్తానంటున్న రేవంత్ రెడ్డి మే 13న ఎన్నికల పోలింగ్, జూన్ 4న ఎన్నికల ఫలితాలు

ప్రకటిస్తుండగా ఆగష్టు 15 వరకు అంటే రెండు నెలలకు పైగా సుమారు డెభై రోజుల పాటు ఆగవల్సిన అవసరం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ముగిసిన తరువాత కూడా రైతు రుణ మాఫీకి రెండు నెలలకు పైగా తాత్సారం చేయటంలో పెద్ద కుట్ర దాగి ఉన్నదని చెప్పారు. ఈ రెండు నెలల వ్యవధిలో రైతు రుణ మాఫీ ఆశ చూపుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి, వాటిల్లో లబ్ది పొందేలా రాజకీయ ఎత్తుగడ వేస్తున్న రేవంత్ రెడ్డి నిజ స్వరూపాన్ని గ్రహించి రాష్ట్ర రైతాంగం పార్లమెంట్ ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మి కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం...

కోదాడ టౌన్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని బొడ్రాయి బజారులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి కోట మైసమ్మ తల్లి ఆలయం ఐదవ వార్షికోత్సవంహోశనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. కోట మైసమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమ కలిగి ఉన్నదని భక్తుల కోరిన కోరికలు తీర్చే ఈ అమ్మవారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగాహొ రామినేని. శ్రీనివాసరావు, శ్రీదేవి, ఆవుల. రంగారావు, కామేశ్వరి దంపతులు పీటల మీద కూర్చొని హెూమాలు ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాటి.

సైదయ్య అమ్మవారికి నైవేద్యాలు, భక్తులకు ప్రసాదాల దాతగా వ్యవహరించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోహొబొడ్రాయి పున: ప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు సట్టు. నాగేశ్వరరావు, ఆవుల. రామారావు, మేళ్లచెరువు. కోటేశ్వరరావు,నాగు బండి. రంగనాథ్ పైడిమర్రి. నారాయణరావు, రామినేని. శ్రీనివాసరావు,పైడిమర్రి వెంకటనారాయణ, సట్టు నాగేశ్వరరావు, తోట. శ్రీను,గంధం. రంగయ్య,చింతలపాటి. సైదయ్య,వేముల రాముడు, పట్టివేళ్ల రవీందర్ రెడ్డి,గంధం పాండు,ఆలేటి సత్యనారాయణ,వేముల. పుల్లయ్య, గౌసిద్దీన్, దాస్, సన్నీరు. కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థలలో బలైపోతున్న ప్రైవేట్ టీచర్లు

టిపియూఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అంజి నాయక్

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి:
తెలంగాణలో ఒకవైపు మండిపోతున్న ఎండలు ఇంకోవైపు కార్పొరేటర్ సంస్థల్లో ప్రైవేట్ టీచర్లను అడ్మిషన్ల పేరు మీద ఎండలో ఇంటింటికి తిప్పడం వల్ల ఎండ దెబ్బ తగిలి

ప్రాణాలు కోల్పోతా ఉన్నారు ఇలాంటి పరిస్థితులు మరి ఇంకెవరికి రాకుండా ఉండాలంటే కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్లను అడ్మిషన్ల కోసం వాడుకోకుండా వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించిన విధంగా సెలవులు ప్రకటించవలసిందిగా టిపియూఎస్ తరపున డిమాండ్ చేస్తా ఉన్నాం. ప్రభుత్వ సూచనలు పాటించినటువంటి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోనీ ఆ స్కూల్ లను మూసివేయాలని డీఈఓ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్ల విషయంలో యాజమాన్యం గానీ డీఈవో గాని పట్టించుకోకపోతే
తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం పోరాటానికి సిద్ధమవుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజి నాయక్ ప్రభుత్వానికి మరియు యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య ను గెలిపించండి

### -కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసి పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడగాలి

నాంపల్లి,ఏప్రిల్,27(ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోరుతూ మండలంలోని టి.పి గౌరారం గ్రామంలో బూత్ అధ్యక్షులు నెల్లికంటి రాము ఆధ్వర్యంలో 100 రోజుల పని వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను ప్రజలకు వివరించారు. తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందముగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలు రైతులకు చేస్తానన్న రైతు రుణమాఫీపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రతి మహిళకు

భరోసగా రూ.2500 రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తానని మోసం చేసింది. వృద్ధులకు వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుతానన్న పింఛనులు తుంగలో తొక్కి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక నాయకత్వం ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారని గ్రామ ప్రజలకు వివరించాడు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, ప్రధాన కార్యదర్శి మంటిపల్లి శ్రీశైలం, యువమోర్చ అధ్యక్షులు నాంపల్లి సతీష్, దళిత మోర్చా అధ్యక్షులు అమానురి విష్ణు,కర్నాటి సాంబశివ, కమిశెట్టి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల వైపు నడిచే ఎర్రజెండాను గెలిపించండి

నాంపల్లి,ఏప్రిల్,27(ప్రజాజ్యోతి):
పేదల గుర్తు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలని అధ్యయనం చేస్తూ పోరాటాల వైపు నడిచే ఎర్రజెండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం మండలంలోని కేతపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ సర్కార్ ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి దగా చేస్తూ మళ్ళీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కోటీశ్వరులు శతకోటీశ్వరులకు ప్రజాసంపదని దోష పెట్టేందని అన్నారు.మత రాజకీయాలు చేస్తూ ఈ దేశాన్ని మరోసారి మోసం చేయాలని చూస్తుందని ఆయన హెచ్చరించారు.

ఇప్పటికైనా మహిళలు మేధావులు మేల్కొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలపై ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కేతపల్లి శాఖ కార్యదర్శి పల్లెటి వెంకటయ్య, ఈశ్వరయ్య, నరేష్ ,యాదయ్య, ఎల్లయ్య, యాదమ్మ, అలివేలు, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తోట దగ్ధం... రెండు లక్షల రూపాయలు నష్టం

నార్కట్ పల్లి ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి)
నల్గొండ జిల్లా నార్కట్పల్లి పట్టణ శివారులో ఎండి అజిత్ కు చెందిన రెండు ఎకరాల తోటలో గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టడంతో 2 లక్షల రూపాయల విలువ గల చెట్లు దగ్ధమైన సంఘటన గురువారం రాత్రి ఆలస్యంగా వెలులోకి వచ్చినది. రైతు తెలిపిన వివరాల ప్రకారం రైల్వే ట్రాక్ పక్కన నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న తోటకు నిప్పు అంటుకొని జామ, మామిడి, మునగ, టేకు చెట్టు దగ్ధమైనట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి

నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలోకి షబ్బీర్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 27.** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్, హాజరయ్యారు. మాచారెడ్డి మండలం నుండి వివిధ పార్టీలకు చెందిన సుమారు 350 మంది షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా జరుగుతున్నాయి

– సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 27.** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అధికారులను అప్రమత్తం చేయడం పట్ల రైతులు కూడా ఆనందంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. శనివారం బీబీపేట్ మండల కేంద్రంలో, జనగామలో, దోమకొండ మండల కేంద్రంలో, అంచనూర్, లింగులపల్లి లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రాల నిర్వహణ తీరును తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రాలలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖి అయి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్ల పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బీబీపేట్ లోని శ్రీనివాస్ ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్, జనగామ లోని ఉమా మహేశ్వరీ బాయిల్డ్ రైస్ మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఊపందుకున్నదని అన్నారు.ఇదే రోజు గత యాసంగిలో 26,042 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో కోటి 70 లక్షలు వేయగా ఈ యాసంగిలో ఇప్పటి వరకు 19,492 మంది రైతుల నుండి 261 కోట్ల విలువ గల 1,18,394 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 125 కోట్లు చెల్లించామని అన్నారు. వడగాల్పుల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా జిల్లాలోని అన్ని కేంద్రాలలో నీడ కల్పించడంతో పాటు మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలకనుగుణంగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసినా వెంటనే నిర్దేశించిన మిల్లులకు వెంటనే తరలించాలని, రైస్ మిల్లులలో కటింగ్ కాకుండా చూడాలని, ట్రక్ షీట్ , మిల్లర్ అకనాలెడ్జ్మెంట్ వెంటనే జారీచేసి, టాబ్ ఎంట్రీ చేసిన 48 గంటలలలోగా రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని అధికారులను ఆదేశించారు. గోదాములలో, కొనుగోలు కేంద్రాలలో 11 లక్షల 33 వేల గొనె సంచులు అందుబాటులో ఉన్నాయని, గోనె సంచుల కొరత రాకుండా మానిటరింగ్ చేస్తున్నామని, అకాల వర్షాల పట్ల రైతులను అప్రమత్తం చేస్తూ అప్రమత్తం చేస్తూ అవసరమైన టార్పాలిన్లు అందించాలని అన్నారు. రైతులు కూడా ఎఫ్.ఏ. క్యూ ప్రమాణాల మేరకు ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యం శుభ్రపరచి తాళ్లు లేకుండా,17 శాతం తేమ మించకుండా ధాన్యం తేవాలని కోరారు. ఎండలు బాగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద వృద్ధులు ఉండవద్దని కోరారు. కాగా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేసుకొని లారీలను తిరిగి పంపాలని రైస్ మిల్లర్లను కోరారు. సి.ఏం.ఆర్. రైస్ ను నిర్ధారించిన గడువులోగా భారత ఆహార సంస్థకు చేరవేయాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ మిల్లు యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటా ప్రచారం

**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటిటా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనతో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజల నుంచి మన్నలలు పొందాడని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చరాన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షులు శేఖర్, నాయకులు పారుక్, షాహీద్ పాషా,కలిం,తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ సాఫ్ట్ బాల్
## పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**సిరికొండ, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** ఈ నెల 28 నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రం తుంకూర్ లో జాతీయ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న 3వ జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఎస్. సిద్ధార్థ ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 18న మెదక్ జిల్లా మనోహరాబాద్ క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలోహా ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు.జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్. సిద్ధార్థకు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ లు అభినందించడమైనది. పాఠశాల నుండి ఎంపికైన ఎస్. సిద్ధార్థకు ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించారు. జాతీయ స్థాయి పోటీలలో క్రీడా నైపుణ్యం, స్ఫూర్తితో రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ నర్సయ్య,గంగారెడ్డి మరియు వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయండి

– కార్మిక సంఘాల పిలుపు ఏఐసిటియు పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 27.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులతో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్ నాయక్ మాట్లాడుతూ కార్మికులు కర్షకులు వెట్టిచాకిరి బానిసత్వం నుండి 12 గంటల పని దినాలను ఎనిమిది గంటల పని దినాలు సాధించుకున్న రోజు అని అన్నారు అలాగే కార్మికులు యజమానులకు బానిసలుగా ఎన్ని గంటల పని చేస్తూ కార్మికులకు తెలియకుండానే 12 గంటల పనిని యజమాన్యాలు చేయించుకున్నప్పటికీ అప్పుడు జరిగిన పోరాటంలో కార్మికులందరూ ఆ సంఘటిత కార్మికులు ఒకదాటిపై కొచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నట్టు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్మిక కర్షక మైత్రి కొనసాగి నేడు 8 గంటల పని దినాలు కొనసాగుతున్నాయి అంటే ఆ రోజు కార్మిక సంఘాలతో కార్మికులంతా ఏకమై సాధించుకున్నందుకే అందుకే మేడేను ప్రతి ప్రతి గ్రామ గ్రామాన మండల డివిజన్ కేంద్రాల్లో మేడైన జరిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు నరసింహులు సదానందం రమేష్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 27.** ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సాందీపని డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలను ప్రపంచవ్యాప్తంగా కుంభమేళాగా చూడడం జరుగుతుందనీ చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంబాలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని యువత విద్యార్థులు,ప్రజలు ఓటరు మహాశయులు నిస్తేజం వీడి ఓటింగ్ రోజు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు భావిభారత నిర్మాణంలో యువ ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర ఓటర్లు చైతన్యవంతులు అయి ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం అందరం పాలుపంచుకుని ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం అని తెలిపారు అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సాందీపని విద్యాసంస్థల డైరెక్టర్ బాలాజీ రావు ప్రిన్సిపల్ సాయిబాబా ఆధ్యాపకులు భారత మాత రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ వారిని తరిమికొట్టిన తొలి చెంచు వీరులు..!

– బాయన్న, హనుమంతప్పలు

గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 27.** ఈ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్ర తవ్వినకొద్ది బయటపడుతున్న అనామక యోధుల చరిత్రకు దర్పణమే.. ఇప్పుడిప్పుడే వెలుగు చూస్తున్న గిరిజన వీరుల పోరాట పటిమ అజరామరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నల్లమల అటవీ ప్రాంతంలో బ్రిటిష్ వారి చొరబాటును చెంచు జాతి గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆదిమ గిరిజనులైన చెంచులు తమ హక్కుల పోరాటంలో బ్రిటిష్ వారిని సైతం తరిమికొట్టారంటే నమ్మశక్యంగా అనిపించకపోవచ్చు. కానీ చెంచు నాయకులు కుడుముల పెద్ద బాయన్న, హనుమంతప్పలు మన్యం పోరాటం ముగిసిన తదుపరి 1930 – 1938 కాలంలోనే ఆదివాసుల జీనాధారమైన అటవీ సంపదపై కన్నేసిన బ్రిటిష్ వారిపై పోరాటం చేయక తప్పలేదు. వీరు చెంచులలో తొలి పోరాట వీరులుగా చిరస్మరణీయులు. చెంచులలో తొలి పోరాట వీరుడైన పెద్దబాయన్న ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని తుమ్మలబయలు అనే చెంచుల పెంటలో జన్మించాడు. ఆయనను పెద్ద బాయిలోడుగా కూడా పిలుస్తుంటారు. అతని తండ్రి పాపన్న. వీరు అటవీ వనరులపైనే ఆధార పడటం కాకుండా అటవీ జంతువులను వేటాడి జీవనం సాగిస్తున్నారు. నల్లమలలోకి ప్రవేశించిన బ్రిటిష్ వాళ్ళు ఆదివాసులు అడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. అటవీ ఉత్పత్తులు తెచ్చుకున్నవారిపై పన్నులు వసూలు చేసేవాళ్ళు. బ్రిటిష్ వాళ్ళు వారి జెండా ఎత్తడానికి సహకరించమని కోరగా.. పెద్దబాయన్న దాన్ని వ్యతిరేకించి నిరసన తెలిపాడు. పెద్ద బాయన్న ఆదివాసీలందరిని తుమ్మలబయలు కేంద్రంగా సమావేశపరచి బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి తరిమివేయకపోతే తమకు జీవనం ఉండదని తెలిపాడు. పిట్టబోతుల ప్రాంతంలో ఆదివాసీలందరిని దాచిపెట్టి బ్రిటిష్ వారినుండి తప్పించాడు. విల్లులు, బాణాలతో చెంచు యువకులను తిరుగుబాటుకు సిద్ధం చేశాడు. బ్రిటిష్ సైన్యంలో కొందరు వీరి ధాటికి మరణించారు. దీనిని గమనించిన బ్రిటిష్ సైనికాధికారి పెద్ద బాయన్నను పట్టించినవారికి పదివేల రూపాయలు పారితోషికం ప్రకటించారు. కానీ ఎవరు బాయన్న ఆచూకీ చెప్పలేదు. చెంచులలో మరో నాయకుడు హనుమంతప్ప బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కర్నూల్ జిల్లా కొత్తపెల్లి అనే చెంచు పెంటలో జన్మించాడు. హనుమంతప్ప మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నాడు. బ్రిటిష్ వారు ఒక మహిళను అవమానించడం కళ్ళారా చూసాడు. అతడు బ్రిటిష్ వారిని ఎదుర్కోవడానికి ఆదివాసీలను గ్రూపులుగా విభజించాడు. బాయన్న గురించి తెలుసుకున్న హనుమంతప్ప ఆయనతో కలిసి పోరాటానికి చేతులు కలిపాడు. బ్రిటిష్ వారు వీళ్లిద్దరినీ పట్టుకోవడానికి పెద్దచెరువు మీదుగా తుమ్మబయలు చేరుకున్నారు. అకస్మాత్తుగా సైన్యానికి చిక్కిన బాయన్న లొంగిపోయాడు. ఆ తరువాత హనుమంతప్ప కూడా దొరిపోయాడు. వీరిద్దరినీ బ్రిటిష్ సైన్యం చెట్టుకు కట్టేసి 1938, ఏప్రిల్ 25న కాల్చి చంపారు. దేశ స్వాతంత్ర్యం కోసం, చెంచు తెగల హక్కుల కోసం కడదాకా పోరాడిన వీరి స్ఫూర్తి ఆదివాసీలందరికీ అనుసరణీయం. శ్రీశైలంలో ఏర్పాటు చేసిన చెంచుల సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో బాయన్న, హనుమంతప్పల విగ్రహాలను నెలకొల్పారు. చెంచు వీరులకు నివాళీ ...!

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

– ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 27** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాక్లూర్ మండలం గుంజీలి, చిక్లీ, కొత్తపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వినయ్ రెడ్డీ మాట్లాడుతూ 45 సంవ త్సరలుగా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల గురించి పోరాడుతూ ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి జీవన్ రెడ్డి అని,ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగ జీవన్ రెడ్డి నిలుస్తారని ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.జీవన్ రెడ్డి ఎన్నికైన తదుపరి మూత పడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సంతోషదాయకమని అన్నారు. ప్రస్తుతం ఎంపిగా ఉన్న ధర్మపురి అరవింద్ సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందని, ఇలాంటి ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎన్నికల్లో స్వస్తి పలకాలని కోరారు.అలాగే రైతులకు ఆగస్టు నెలలో ఏకకాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తుందని చెప్పారు. వినయ్ రెడ్డీ అధ్వర్యంలో పలువురి చేరికమాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామానికీ చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లోక్ సభ ఎన్నికల ఇంచార్జి రాంభూపాల్, స్థానిక ఎంపీటీసీ పురుషోత్తం రావు,మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,జిల్లా నాయకులు దేగ పోశెట్టి,గంగాధర్ గౌడ్,దయాకర్ రావు, ఎంపీటీసీ ఓడెన్న,పెంట ఇంద్రుడు, లక్ష్మినారాయణ, భరత్, విఠల్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బోజన్న,మైనార్టీ మండల అధ్యక్షుడు అలిమ్, గంగాధర్, అరుణ్, రంజాన్, మహేష్ గౌడ్, షబ్బీర్, కాశీరం, డాక్టర్ గంగన్న,శ్రీనివాస్,పాల్ద నర్సయ్య, సందీప్, కిరణ్, నరేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

– రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**సిరికొండ,ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి కావలసిన నిధులను కేంద్రం సమకూరుస్తుందని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు ప్రజలు కృషి చేయాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చీమనుపల్లి, పందిమడుగు, పాకాల, తూంపల్లి, కొండాపూర్, ముషీర్ నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ముందుగా ఆయన మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరోగ్యారెంటీలతో మేనిఫెస్టో విడుదల చేసి చెప్పినట్టుగానే ఒక్కో గ్యారెంటీని నెరవేర్చుకుంటూ వచ్చినామని ఇప్పుడు కేంద్రంలో ఇండియా కూటమీ అధికారం చేపడితే ఐదు గ్యారంటీలు తప్పక అమలు చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక్కో ఇంట్లో ఒక మహిళకి లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తామని, 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతులకు రుణమాఫీలు దేశవ్యాప్తంగా చేస్తామని, జన గణన తదితర అంశాలు అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో వివరించినట్లు తెలిపారు. తనను అసెంబ్లీ ఎన్నికలలో దీవించి ప్రజలు ఏ విధంగా గెలిపించారో అదేవిధంగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని కూడా ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిచిన వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రభుత్వం మంత్రి పదవి ఇస్తుందని మండలానికి తాను గెలిచి రాగానే తీసుకుని వస్తానని అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందజేస్తానని భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. పలు గ్రామాలలో సమస్యలను విన్నవించడంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తుంపల్లి గ్రామ పరిధిలో గల ఎదురుకొండ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొత్త తిరుపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శిలు వెల్మ భాస్కర్ రెడ్డి, ఎర్రన్న, జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, చందర్, పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి ,బాలరాజు నాయక్, లింగారెడ్డి, సిరికొండ సొసైటీ చైర్మన్ చెల్లెమ్ గంగాధర్, బాడాల మహిపాల్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలంటే, బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 27 :** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మరియు ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలంటే, బిజెపి అభ్యర్థిని గెలిపించాలని రాష్ట్ర బిజెపి నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని బోర్గం, తాడిబిలోలి, సాటపూర్ గ్రామాలలో బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలంటూ మండల అధ్యక్షుడు గోపికృష్ణ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలలోని ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్ ను గెలిపిస్తే మోడీని, మోడీ ప్రభుత్వాన్ని బలపరిచి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకత్వం లభిస్తుందన్నారు. బిజెపి అధికారంలో ఉన్నప్పటినుండి ప్రజల సంక్షేమం కోసమే ఉపాదామి పథకలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, బిజెపి డివిజన్ కన్వీనర్ కుర్రోళ్ళ శ్రీధర్ వైస్ ఎంపీపీ యోగేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని కలిసిన మున్నూరు కాపు సభ్యులు

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 27 :** నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి బాజిరెడ్డి గోవర్ధన్ ను రెంజల్ మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. శనివారం ఆయన నివాసంలో కలిసి ఎంపీ అభ్యర్థిని కలిసి ఆయనతో మాట్లాడుతూ... గెలుపే లక్ష్యంగా మున్నూరు కాపులు ఏకతాటితో ఉన్నట్లు వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసింద ఎంపీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అభ్యర్థి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విట్టల్ రావు, మాజీ సర్పంచులు తెలంగాణ శంకర్, గోజ్జ రమేష్, మున్నూరు కాపు సభ్యులు హనుమాన్లు(బుజ్జి), గంగాధర్, శ్రీకర్, గంగాధర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# రఘునందన్ రావుకు జనం నిరాజనం

- కరోనా వ్యాధి భారీ నుండి కాపాడింది నరేంద్ర మోడీ
- స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మార్చిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- ఆశీర్వదించి ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వండి సమస్యల మీద పోరాటం చేస్తా
- మెదక్ ఎంపీ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27** ఆరు గ్యారెంటీ ల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రుణమాఫీ ఊసే మార్చారని ఒక్కసారి అవకాశం ఇచ్చి మెదక్ ఎంపీ అభ్యర్థిగా పార్లమెంటుకు పంపించండి సమస్యల మీద పోరాటం చేస్తానని మెదక్ ఎంపీ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు తెలిపారు శనివారం రోజున మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఎదురుగా మెదక్ ఎంపీ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో నిర్వహించారు జై బిజెపి అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ కారును ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపించాలని బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కార్యకర్తలను ఉద్దేశించి తెలిపారు ఆరు గారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలను మరిచిపోయిందన్నారు రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రుణమాఫీ ఊసే మర్చిపోయారు అన్నారు స్వార్థ రాజకీయాల కోసం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పార్టీ మార్చారని 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చినప్పటికీ తాను ప్రధాన రహదారి రోడ్డు ప్రక్కనే 60 సెటర్లు కట్టుకున్నాడే కానీ ఏ పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు మూడు సంవత్సరాల క్రితం కరోనా బారిన పడితే ప్రజలందరిని కాపాడిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని స్వాగతించాలన్నారు బిజెపిని బలపరిచినట్లయితే దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవుతాడని ఈ సందర్భంగా తెలియజేశారు కరోనా సమయంలో కూడా ప్రతి ఒక్కరికి 5 కిలోల ఉచితంగా బియ్యం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు ప్రధాన రహదారి రోడ్లు స్మశాన వాటికలు బాత్రూంలు రైతు వేదికల కోసం బిజెపి ప్రభుత్వం డబ్బులు ఖర్చు చేయడం జరిగిందన్నారు ఎన్ఆర్ఈజీఎస్ పనులు కూడా బిజెపి ప్రభుత్వమే నడిపిస్తుందని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు ఒక్కసారి ఆలోచించి కమలం పువ్వు పై ఓటు వేసి మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావుని గెలిపిస్తే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానన్నారు దేశంలో ఎవరి నోట చూసినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అంటున్నారని మెదక్ ఎంపీ అభ్యర్థిని కూడా కమలం పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలిపారు రోడ్ షో రామ మందిరాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం దే అన్నారు కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి యాదవ్ కౌన్సిలర్ గోడ రాజేందర్ జిల్లా నాయకులు కాజీపేట రాజేందర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రాకేష్ మండల ప్రముఖ నాయకులు సేవలు కృష్ణ సత్యనారాయణ బిజెపి పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎగిరేది కాషాయం - గెలిచేది కమలం

ప్రతి ఒక్కరి నోట వినిపిస్తున్న మాట



**జహీరాబాద్, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికలలో భారత దేశంలో వినిపిస్తున్న మాట ఎగిరేది కాషాయం -గెలిచేది కమలం అని పెద్ద చిన్న నోటిలో వినపడే మాట అని పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు అప్పం శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మహీంద్రా టెక్నీషియన్ కాలనీలో గడప గడపకు బిజెపి, మే 13న జరగబోయే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బి బి పాటిల్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అరుణ కౌలాస్, శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి, బిజెపి వివిధ అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బేతాళ స్వామి జాతర

**అల్లాదుర్గం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం ప్రసిద్ధ బేతాళ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వారం రోజులపాటు వైభవంగా జరిగే ఉత్సవాలులో భాగంగా శనివారం బేతాళ స్వామికి బోనాలు పండుగ నిర్వహించారు. వందలాదిమంది భక్తులు బోనాలు ఎత్తుకొని భేతాల స్వామికి గోవిందా నినాదాలతో స్వామివారికి ఐదు ప్రదక్షిణ లు చేసి మొక్కలు తీర్చుకున్నారు. సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ రేణుక, ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావ్

**జహీరాబాద్, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండలంలోని కృష్ణపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా శాసనసభ్యులు కొనింటి మణిక్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం అధ్యక్షతన ముమ్మర ప్రచారం చేసి అనంతరం మండల నాయకులు, కార్యకర్త లను,మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, ప్రభు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, కిషన్, కలిసి పార్టీ శ్రేణులను దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుడైన ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపిస్తే జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని, వృద్ధులు, వితంతువుల కోసం ఆసరా పెన్షన్ అమలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక దీనిని విస్మరిస్తుందని మండిపడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ విజయం కోసం ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం కృష్ణపూర్ మాజీ సర్పంచ్ అమర్జీత్, ఎస్ రాములు, దేవిపుత్ర, అవు రాదయ్య, రాజరత్నం, కిష్టన్న, గ్యానమ్మ య్య, విజయ్ కుమార్, యేసయ్య, సొల్మన్ హుస్సేన్, కృష్ణ, అశోక్, మల్లేష్, నర్సింలు, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే మాణిక్ రావ్

**జహీరాబాద్, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన శాసనసభ్యులు మాణిక్ రావు, ఎన్నికల ఇంచార్జి దేవిప్రసాద్, హాజరై పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల లోకి తీసుకెళ్లాలని అందరిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.గుండప్ప, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు,నాయకులు కష్టపడి పనిచేయాలి

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పి సి విశ్వనాథ.ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్రఇంచార్జి రోహిత్ చౌదరి. రాష్ట్ర ప్రోటాకల్ సంబంధాల సలహాదారులు వేణుగోపాల్ లతో కలిసి సిరిసిల్ల పర్యటనకు వెళుతుండగా నాగుల బండ దగ్గర సిద్దిపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి పూజల హరి కృష్ణ నాయకత్వం లో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్. బొమ్మల యాదగిరి. దాస అంజన్న, పూజల గోపిక్రిష్ణ, గయసుద్దీన్, బహదూర్ రెడ్డి, తప్పట శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ ఆత్మీయ సమ్మేళనం
- పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎస్సీ సెల్ నాయకులు

**జహీరాబాద్, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ అధ్వర్యంలో ఎస్సీ సెల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యంపి అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ కి మద్దతుగా నియోజకవర్గం లోని దలితులు భారీగా తరలివచ్చి కార్యక్రమం లో పాల్గొన్నారు. మొదట పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు అనంతరం పట్టణ ప్రాదాన రహదారి గుండా ర్యాలీ కోనసాగింది. అనంతరం షాట్కర్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన జహిరాబాద్ పార్లమెంట్ నుంచి సురేష్ కుమార్ షేట్కర్ కాంగ్రెస్ యంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దళితుల అందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టికి మొదటి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పదేళ్లు కేసీఆర్ మాటలకు మోసపోయి కెసిఆర్ కు ఓటేసామని మరోసారి అలాంటి పోరాపటు చెయ్యకుండా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ అసెంబ్లీ లో కాంగ్రెస్ పార్టికి ఓడిపోవడం ఈ ప్రాంతం ప్రజల దురదృష్టం అని తాను ఎమ్మెల్యే గా గెలుపోంది ఉంటే మంత్రి అయ్యుండే వాడినని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి జరుగాడాని అవకాశం ఉండెదని అన్నారు. బిజెపి కి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మారుస్తుంది అని, దేశంలో మళ్లీ రాజరీకం, రాజుల పాలనల చేసేందుకు కుట్ర పన్ను తుందని అన్నారు. మోడీ మందకృష్ణ మాదిగ ని బుట్టలో వేసుకొని మనందరం బిజెపి కే వేస్తామని అనుకుంటున్నారని. బిజెపి కి బుట్టలో ఎవరు పడద్దని అన్నారు. పేదలకు ఇండ్లు భూములు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దళితులు ఎవరు అధర్యపడుద్దని మాదిగలు కూడా రాజ్యాలు ఏలారని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టాలు అందించ నుందని తెలిపారు. అంతకు ముందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ మాదిగ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం అసెంబ్లీలో మొట్ట మొదట మాట్లాడిన ఘనత డాక్టర్ ఏ చంద్ర శేఖర్ కి దక్కుతుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు మందకృష్ణ మాదిగ గారు మాదిగల పక్షాన కనీసం ప్రచారం చేయలేక పోయారని, నేడు బిజెపి కి ఊడిగం చేస్తూ హెలిక్యాప్టర్ తో ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బాబు జగ్జీవన్ రామ్ ని మంత్రిని చేసిందని, మీరా కుమారి ని స్పికర్ గా చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదర రాజ నర్సింహ ని డిప్యూటీ సీఎం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కు తుందని అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బీజేపీతో కాదని బిజెపి మాయలో పడొద్దని అది సుప్రీంకోర్టు పరిధిలో తేలుతుందని తెలిపారు. టిపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ గిరిజా షేట్కర్ మాట్లాడుతూ అంటరానితన నిర్మూలించిన పార్టీ కాంగ్రెస్ అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వల్లే ఎన్నికల్లో రిజర్వేషన్ సీట్లు వచ్చాయని దళితుల అభ్యున్నతి కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు,రోడ్లు ఉన్నాయని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గజ్జెల కాంతం, గూట్ల వరప్రసాద్, కూసపాటి శ్రీను, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తత పాపను అందించిన అదనపు కలెక్టర్

**సిద్దిపేట ఏప్రిల్27, (ప్రజాజ్యోతి) :** శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 6 నెలల వయసు గల పాపను పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికీ చెందిన దంపతులకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా అధికారికంగా దత్తతను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలో గల శిశు గృహ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. సావిత్రి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజు, శిశు గృహ మేనేజర్ ఝాన్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చేర్యాల ప్రజాజ్యోతి:** చేర్యాల మండలం మండలం, ముస్త్యాల గ్రామపంచాయతీ కరోబార్ చింతల కిష్టయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎన్ ఆర్ ఐ పెడుతల అమరేందర్ రెడ్డి పదివేల రూపాయలను ,గ్రామ మాజీ సర్పంచ్ , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి మృతుని కుటుంబా సభ్యులను పరామర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట కొంగరీ గిరిధర్అల్లిబిల్లి రాములు, బత్తిని వెంకటేశ్వర్లు, మేరిండ్ల శ్రీనివాస్, ఉప్పలంచి చంద్రమౌళి, కొంగరి శ్రీధర్ పాల్గొన్నారు

## అఖిల్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక మండల కేంద్రంలో ఇటివల ఐఏఎస్ గా సెలెక్ట్ అయిన బుద్ధి అఖిల్ యాదవ్ ని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఐఏఎస్ గా ఎంపిక కావడం గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్రా భాస్కర్ రెడ్డి, కొండపాక మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్రా రాంచంద్ర రెడ్డి, వర ప్రసాద్, పి ఆర్‌టియు నాయకులువెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

# 50 తులాల వెండి ఆభరణాలు చోరీ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27:** 50 తులాలు వెండి ఆభరణాలు చోరియైన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లోని రాందేవ్ జువెలర్స్ షాప్ లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. షాపు యజమాని ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. శుక్రవారం సాయంత్రం షాప్ లో ఆభరణాలు కొనుగోలు చేయడానికి వచ్చిన ఇద్దరు మహిళలతో పాటు ఒక పురుషుడు నగలు చూసి ఇస్తామని చెప్పి మాటలతో మాయ చేసి 30 తులాల సాలెం కడియాలు, 20 తులాల పట్ట గొలుసులు చోరీ చేశారు. శుక్రవారం సాయంత్రం చోరి కాగా అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు షాపు యజమాని నగలు చెక్ చేయగా అందులో 50 తులాల వెండి ఆభరణాలు కల్పించడంతో షాపులో ఉన్న సిసి ఫుటేజ్ చెక్ చేస్తే బయటపడింది. 50 తులాల వెండి ఆభరణాల విలువ రూ.40 వేలు ఉంటుందన్నారు.నగలు చోరీ చేసిన వ్యక్తులు ముగ్గురు ఒకే బైక్ పై వచ్చి చోరీ చేసి ఎత్తుకెళ్లినట్లు సిసి ఫుటేజ్ లో తేలింది అన్నారు. చోరీ చేసిన వ్యక్తులను పట్టించిన వారికి 5వేల రూపాయల నగదు అందజేస్తానని షాపు యజమాని ప్రేమ్ కుమార్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# కాంగ్రెస్ వస్తే దేశంలో బాంబుల మోతనే

- భద్రత కరువై దేశ ద్రోహులు పెరిగి పోతరు
- కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**కొల్చారం ప్రజాజ్యోతి :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజలకు భద్రత కరువవుతుందని, ప్రతిరోజు దేశంలో బాంబుల మోతే వినిపిస్తుందని బిజెపి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శనివారం మండలంలోని దుంపలకుంట, రంగంపేట, చిన్న ఘనపూర్, పోతంశెట్టిపల్లి, అప్పాజీపల్లి కొల్చారం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో కొల్చారం, రంగంపేట్ గ్రామంలో కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో భద్రత కరువవుతుందని, దేశంలో దేశద్రోహులు పెరిగిపోతున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రుణాలు చెల్లించొద్దు అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మారుస్తూ రుణ మాఫీని వాయిదాల మీద వాయిదాలు వేస్తూ దేవుళ్లపై ఓట్లు వేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాడన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రంగంపేట మండలం ఏర్పాటు చేయని వారు ఇప్పుడు మండలం చేస్తామంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. కరోనా సమయంలో దేశంలోని ప్రజలందరికీ రెండు విడుతల టీకాలు ఉచితంగా పంపిణీ చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు.

మన దేశంతో పాటు మన దేశం నుంచి మరో వంద దేశాలకు కరోనా టీకాలు పంపిణీ చేసి ప్రపంచంలోని భారతదేశం పేరు ప్రతిష్టలు నిలిపిన మహనీయుడు ప్రధాని మోడీ అన్నారు. కరోనా సమయం నుంచి ఇప్పటివరకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. మరో ఐదు సంవత్సరాలు బియ్యం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత జైలుకి వెళ్లగా, ఫోన్ టాపింగ్ కేసులో కేటీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అక్రమాలలో హరీష్ రావులు త్వరలో జైలు కు వెళ్లడం ఖాయమన్నారు. కేంద్రంలో రానున్న మోడీ ప్రభుత్వం అని మోడీ ప్రభుత్వానికి జిల్లా ప్రజల భాగస్వామ్యం ఉండాలంటే తనను గెలిపించాలని తనని గెలిపిస్తే రంగంపేట మండలం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

ఎవరు ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ కాళ్ళు మొక్కితే ఎమ్మెల్సీ పదవిలోకి వచ్చిన వెంకట్రాంరెడ్డి మూడేళ్లలో ఏ రోజు గ్రామాల ముఖం చూడని వెంకటరామిరెడ్డి 100 కోట్లతో నిరుద్యోగుల కోసం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేస్తాననడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. కలెక్టర్ గా ఉండి పేద రైతుల కడుపులో కొట్టి కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన వెంకట్రామిరెడ్డి ఎంపీగా గెలిచిన ప్రజలకు ఏమి లాభం ఉండదని ఆయన పైరవీలకు వ్యాపారాల కోసం ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. చట్టాలపై కనీస అవగాహన లేని మూడు పార్టీలు మార్చి కోట్ల రూపాయలు డబ్బులతో ఎంపీ టికెట్ కొన్న నీలం మధు బీసీ బిడ్డను గెలిపించాలని నిరుపేదల బిడ్డను అని ప్రచారం తీసుకోవడం సరికాదన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మురళి యాదవ్, నర్సాపూర్ టౌన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, పంతుల హరీష్,మాజీ సర్పంచ్ యాదగిరి, రంగంపేట్ చిటుకుల గిరి, గంగ రాజు, పో చందర్, వెంకట్, తుక్కాపూర్ ఆయిలి కృష్ణ, అరవింద్, అశోక్, శ్రీకాంత్, రాజు, మల్లేశం, కిష్టయ్య, శ్రీకాంత్, గణేష్, పైతర పుట్టి ప్రకాష్, కొరంపల్లి సురేష్, కొల్చారం రాజేందర్ గౌడ్, అనిల్, రాజీగారి కృష్ణ, తమ్మాలి నవీన్, చింతల యాదగిరి, తమ్మలి సంతోష్,దుర్గయ్య,తుపాకుల మల్లేశం, సాయిని రంజిత్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటకు జాగ్రత్తలు అవసరం

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** వేసవిలో వాతావరణాన్ని బట్టి ఆయిల్ పామ్ మొక్కలకు తగినంత తేమ ఉండేలా నీరు అందించాలని, నీటి కొరత వలన పంట దిగుబడి తగ్గిపోతుందని ఉద్యానవన అధికారి సి.పండరి తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని బందారం గ్రామంలో వెంకటరెడ్డి అనే రైతుకు చెందిన ఆయిల్‌పామ్ పంటను శనివారం మండల వ్యవసాయ అధికారిణి ప్రియదర్శిని, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి హరీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతల వల్ల భూమిలోని తేమ శాతం తగ్గిపోతుందని, కావున రైతులు పంటలకు నీటి తడి అందించాలని, ఎరువులు, పురుగుల మందు యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ప్లాంట్ మానిటర్ అధికారి విజయ్, ఏఈవో బందారం, ఈపీసీ డ్రిప్ ప్రతినిధి శ్రీకాంత్, బందారం గ్రామ ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

# చేవెళ్ళ గడ్డ బీజేపీ అడ్డ

గల్లి గల్లి బీజేపీ... డిల్లీ డిల్లీ బీజేపీ
తెలంగాణలో క్లీన్ స్వీప్ మా లక్ష్యం
బీజేపీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం
ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాలు ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి

భారతీయ జనతా పార్టీ యాలాల మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని అన్నాసాగర్, బానాపూర్, అడాల్పూర్ గ్రామాలలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని

బలపరిచి గెలిపించాలని కోరుతూ ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... బిజెపి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతుందన్నారు. చేవెళ్ళ లోకసభ నియోజకవర్గ గడ్డ పై బీజేపీ జెండా ఎగరవేయబోతున్నమన్నారు. ప్రతి గ్రామంలో బీజేపీలో చేరికలు తమ గెలుపును చూచిస్తుందన్నారు. గల్లి గల్లి బీజేపీ అని అంటున్నారన్నారు. చేవెళ్లగడ్డ బిజెపి అడ్డ అని అన్నారు. బిజెపి ప్రచారాన్ని చూసి కాంగ్రెస్, బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితిలో ఉన్నాయన్నారు. తెలంగాణలో కమల వికాసాన్ని ఎవరు ఆపలేదన్నారు. ప్రతి గ్రామంలో యువత పెద్ద ఎత్తున బిజెపి కండవా కప్పుకోవడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి మధు, రమ్యా నాయక్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ కుమార్

నవాబుపేట్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)

తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 23 సంవత్సరములు గడిచిన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కు పార్టీ నాయకులకు పార్టీ అభిమానులకు శ్రేయోభిలాషులకు బిఆర్ఎస్ పార్టీ 23వ సంవత్సరం గడిచిన సందర్భంగా నవాబుపేట్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే ఆదర్శంగా నిలిచే విధంగా బిఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం అన్ని రంగాలలో ఎంతో కృషి చేసిందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కన్న ముందు అందుబాటులో లేనటువంటి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలన కాలంలో రైతులకు కావలసిన కార్మికులకు కావాల్సిన బడుగు బలహీన వర్గాల కోసం వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో నడిపించిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా తాగునీటి కోసం గత ప్రభుత్వాలు పట్టించుకోకపోగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రతి గ్రామములో ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు. రైతుబంధు రైతు బీమా లాంటి రైతులకు అవసరమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ గాని బిజెపి గాని మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ఆలోచనలో ఉందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మాత్రం ప్రజల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆలోచనలను వారి అభివృద్ధి దశలో తీసుకువెళ్లేందుకు ఎంతో కృషి చేసిందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చెప్పే మాయమాటలకు లోబడకుండా అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం మనందరికి ఉందన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ నిర్వహించిన రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ లోగల గిడ్డంగి లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముఖ్య అతిథులుగా హాజరైన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిపారు. ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని కార్పొరేటర్ సమక్షంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ చే గులాబీ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ నేటికీ 23 ఆవిర్భావ దినోత్సవాలు పూర్తి చేసుకుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్ర సాధన కొరకై ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ఇటు సంక్షేమంలోనూ అటు అభివృద్ధిలోనూ దేశంలోని కేసీఆర్ హాయంలో అన్ని రాష్ట్రాల కంటే కూడా అగ్రగామిగా నిలవడం అనేది గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ,వార్డ్ మెంబర్ రాంబాబు,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం,పిల్లి యాదగిరి,సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,రవీందర్,సయ్యద్ నయీమ్, సత్యనారాయణ, మహేష్ చారీ,సయ్యద్ రహీం, ఆశిష్ సింగ్,విజయ్ సింగ్,ముకేశ్ సింగ్, కృష్ణ గౌడ్, నర్సింహా,దస్తగిర్, నటరాజ్,సురేందర్, జార్జ్, మెహన్ రావు,షఫీ మహిళా నాయకురాళ్లు చంద్రకళ, శశికళ, సుజాత,రజిని, కుమారి, రమాదేవి, శశికళ, సుధారాణి,లక్ష్మి, గౌసియా, కళ్యాణి, జయమ్మ, రమా,సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

యాలాల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి

బీఆర్ఎస్ (నాటి %ు=ూ%) పార్టీ పెట్టి 23ఏళ్లు నిండిన సందర్భంగా పార్టీ నేతలకు, శ్రేణులకు మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... త్యాగాల పునాదుల మీద పుట్టిన పార్టీ.. ప్రత్యేక రాష్ట్ర సాధన గమ్యాన్ని ముద్దాడి, పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందని తెలిపారు. దేశం గర్వించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ప్రపంచ రాజకీయ పార్టీల చరిత్రలో బీఆర్ఎస్‌ది ప్రత్యేక స్థానమన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ, మైలురాళ్లు అధిగమించడానికి బలమైన పునాదులు వేసింది కార్యకర్తలేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు దన్నుగా నిలుస్తూ, ప్రజల ఆదరణ మరింతగా పొందేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఇంత ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. అంతా పార్లమెంట్ ఎన్నికల కార్యక్రమాల్లో నిమగ్నమైన నేపథ్యంలో వేడుకలను మండల కార్యాలయ కేంద్రంగా జరుపుకోవాలని వారి సూచించిన మేరకు ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ

నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందన్నారు. రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల బసవరాజ్ చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్ రాగాపూర్ వెంకటయ్య అన్నారం పండు గౌడ్ జక్కపల్లి గణేష్ ముకుందాపూర్ లక్ష్మణ్ రవి మాజీ సర్పంచ్ మల్లప్ప కొప్పుల యాదప్ప యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని బ్రష్టు పట్టించిన నేత మోడీ

నల్ల చట్టాలు తెచ్చి రైతుల నడిచినా ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం
ఆరు గ్యారెంటీ లేములతో ప్రజల మనసులను చూరగొన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
మాట ఇచ్చామంటే నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ కు తెలుసు
జూటా పార్టీ బీఆర్ఎస్, నమ్మకద్రోహానికి మరోపేరు బిజెపి
.... తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి

చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి యాలాల మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ కోకట్, పడిగ్యాల, ముద్దాయిపేట, దేవనూర్, యాలాల మండల కేంద్రం, జుంటుపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశాలలో పాల్గొని మాట్లాడారు. దేశాన్ని బ్రష్టు పట్టించే నేతగా మోడీ నిలిచారన్నారు. బిజెపి ప్రభుత్వంతో ఒరిగేదేమీ లేదన్నారు. మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం ఎంతైనా అవసరమన్నారు.

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నాలుగు నెలల్లో నాలుగు గ్యాలరీలలో అమలు చేయడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత మరో రెండు గ్యారెంటీలను అమలు చేయబోతున్నామన్నారు. మే 13 వ తారీకు చేతి గుర్తుకు ఓటేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. నల్ల చట్టాలను తెచ్చి రైతులను నిండా ముంచిన ఘనత కేంద్ర బిజెపికే దక్కుతుందన్నారు. యాలాల మండల కేంద్రంలో ప్రసంగిస్తున్న సమయంలో నమాజ్ ప్రారంభం కాగానే ప్రసంగాన్ని మధ్యలో ఆపి నమాజ్ పూర్తయ్యేంతవరకు ఎదురుచూసి మతసామరస్యాన్ని పాటించడంతో అక్కడి ప్రజలు వారిని అభినందించారు. మతసామ రాష్ట్రానికి ప్రత్యేకగా కాంగ్రెస్ నిలిచింది అనడానికి ఇది ఓ మచ్చు తినకగా అక్కడి ప్రజలు అభివర్ణించారు. అనంతరం పార్టీలో భారీ చేరికలు కొనసాగాయి. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే యాలాల్ కేంద్రంలో కొంతమంది బీఆర్ఎస్ శ్రేణులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్

లో చేరారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో పిఐసిసి చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, సునీత సంపత్, వికారాబాద్ జిల్లా మత్స్యకార చైర్మన్ అగనూరు శ్రీధర్, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ బాబా, మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు, జడ్పిటిసి సిద్ధల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, మైనుద్దీన్, అశోక్ కుమార్, లాలు, దేవనూరు కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసిన అధికారులు

– చేవెళ్ల పార్లమెంట్ అధికారి శశాంక, వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):

సాధారణ, పోలీస్ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను చేవెళ్ల పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి, శశాంక , వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిలు నిర్వహించారు. చేవేళ్ళ పార్లమెంటు నియోజక వర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ జిల్లాల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, రాజేందర్ కుమార్ కటారియా, పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ ల సమక్షంలో పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ర్యాండమైజేషన్ ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3306 పోలింగ్ కేంద్రాలు ఉండగా, తగిన సిబ్బందిని పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒకటి చొప్పున దివ్యాంగుల బృందం, యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ

తరగతులు నిర్వహించడం జరిగిందని, మే 1, 2వ తేదీలలో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్లు పరిశీలకులకు వివరించారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ మోడీ బాటా : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):

యావత్ భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ నరేంద్ర మోడీ వేవ్ కనిపిస్తుందనీ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ఉదయం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ పరిధిలోని వేర్టెక్స్ ప్రైడ్, వశిష్ట అపార్ట్ మెంట్, కావ్య గ్రీన్ అపార్ట్ మెంట్, వేర్టెక్స్ ప్రెసెంట్, వేర్ టెక్స్ కళ్యాణ్ రెసిడెన్సి, ఎస్సార్ రెసిడెన్సి, జలవాయు విహార్ కమ్యూనిటీ హాల్ తదితర ప్రాంతాల్లోని ప్రజలతో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచు కోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీని ఎన్నికల్లో న్యాయబద్ధంగా కాంగ్రెస్ ఎదుర్కోలేకపోతున్నానని ఆయన విమర్శించారు. ఆ పార్టీ ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకే ముస్లిం వర్గాల ఓట్లు అధికంగా పోలవుతాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు కాంగ్రెస్ పార్టీ వచ్చి మతతత్వ పార్టీ అని ఆయన విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా,సుప్రీంకోర్టు

ఆదేశాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లను అమలు చేస్తుందని దాని ద్వారా ఓబీసీలకు నష్టం జరుగుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ముస్లిం, మైనార్టీ వర్గాల్లోని విద్యావంతులు,మహిళలు భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. మక్కా,జెరుసలెం ప్రాంతాలను సందర్శించే వారికి రాయితీలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ.. హిందూ దేవాలయాలను సందర్శించే వారికి ఎందుకు రాయితీలు ఇవ్వదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మనదేశంలోని ఒక్కో మతానికి ఒక్కో చట్టం ఉందని ప్రపంచంలో మరెక్కడా కూడా ఇలాంటి పరిస్థితి లేదని ఆయన చెప్పారు. అందుకోసమే భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కామన్ సివిల్ కోడ్ తెచ్చారని ఆయన అన్నారు. యూపీఏ హయాంలో నష్టపోయిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మోడీ ఆర్థిక విధానాల కారణంగా ఇవాళ లాభాల్లో నడుస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. 13న జరగనున్న పోలింగ్లో పాల్గొని తనను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,శ్రీధర్ రెడ్డి, హరిబాబు,రాజు,పలువురు కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# పాలమూరు గడ్డపై మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

మూడో వార్డ్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్
మాజీ సీఎం కేసీఆర్ రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

కొత్తూరు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)

రాబోయే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో పాలమూరు గడ్డపై మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని మూడో వార్డ్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిన్న మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపిందని మరోసారి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ద్వారానే జిల్లా ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారని కేవలం మూడు నెలలోనే కాంగ్రెస్ పార్టీ పనితీరు బట్టబయలు అయిందని ఆయన అన్నారు.

# మూసీ రివర్ అండ్ హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్

నిర్వహించిన డీహెచ్ఎటీ చైర్మన్ ఎం.వేదకుమార్
వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలని పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :

అమూల్యమైన ప్రకృతి వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలని దక్కన్

హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డీహెచ్ఎటీ) చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(దాట్) సహకారంతో ఐకోమోస్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నది చరిత్రను గుర్తు చేసుకుంటూ మూసీ రివర్ అండ్ హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్ నిర్వహించారు. డీహెచ్ఎటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ నేతృత్వంలో 60 మందితో కలిసి నది గొప్ప చరిత్రను, ప్రాముఖ్యతను, వైభవాన్ని తిరిగి తీసుకురావడంపై, పౌరసమాజం కూడా మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంపై అవసరాన్ని తెలియ చెయటానికై నదీ తీరం వెంబడి ఒక నడకను సాగించారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వరకు సాగిన పాదయాత్రలో హైదరాబాద్ చరిత్రను పరిశీలించారు. ప్రకృతి, సంస్కృతి మధ్య ఆకర్షణీయమైన సంబంధాన్ని వివరిస్తూ వాటిని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. 1908 నాటి చారిత్రాత్మక వరదలను ప్రస్తావిస్తూ ఆనాటి వరద భాధితుల ప్రాణాలను కాపాడడంలో ప్రాణహిత చింతచెట్టు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ఐకోమోస్ ఇండియా కార్యదర్శి నితిన్ సిన్హా, జిఎస్వి సూర్యనారాయణ మూర్తి కళాకారులు లక్ష్మీ నారాయణ, గణేష్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హైదర్, డాక్టర్ వసంత శోభ, ఇందిరా కొల్లి, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ప్రగతి, బిందు భార్గవి, ఖైజర్, రఘు, ఇబ్రహీం తదితరులు హాజరై మాట్లాడారు.

# చేవెళ్ల అభివృద్ధి రంజిత్ రెడ్డితోనే సాధ్యం

డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి
రంజిత్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):

చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి రంజిత్ రెడ్డి తోనే సాధ్యమని డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి అన్నారు. చేవెళ్ల

మండల కేంద్రంలో ఇక్కారెడ్డి గూడ,చన్వెల్లి, గ్రామాలలో రంజిత్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ రంజిత్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. చేవెళ్ల ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని కాంగ్రెస్ ఏ కార్యక్రమాన్ని తలపెట్టిన అది చేవెళ్ల నుంచి ప్రారంభించడం సెంటిమెంట్ గా వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. చెవెళ్ల పార్లమెంట్లో బిజెపికి బీఆర్ఎస్ అభ్యర్థులు చేవెళ్ల ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పిలిచే పలికే నేతగా ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా ఆపద ఉందంటే నేను ఉన్నానని భరోసా ఇచ్చి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, భీమయ్య, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, అత్తిలి రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సుశాంత్, మదన్, మాణిక్యం, జనార్ధన్, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలరా.. ఎందుకీ డ్రామాలు?

- 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా
- డేట్, టైం, వేదిక మీరే నిర్ణయించండి
- నిరూపించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?
- కేసీఆర్.. అన్య మతస్తుల ముందు అక్షింతలు, ప్రసాదాన్ని హేళన చేస్తావా?
- కుహనా లౌకిక వాదులారా.. మీ నోళ్లు ఎందుకు మూతపడ్డయ్?
- హిందుగాళ్లు.. బొందుగాళ్లంటే నీ పార్టీని బొందపెట్టిన చరిత్ర కరీంనగర్ ప్రజలది
- దేవుడిని నమ్మని నీ కొడుకును గుడిమెట్ల ముందు మోకరిల్లేలా చేసిన చరిత్ర హిందువులది
- అసలు శ్రీరాముడంటే మీకెందుకంత కసి?
- బీఆర్ఎస్‌ను బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడ్డ బండి సంజయ్
- సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన పలువురు నేతలు

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** రుణమాఫీపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరుపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ కుమార్ విరుచుకుపడ్డారు.6 గ్యారంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల ద్రుష్టిని మళ్లించేందుకు ఇరు పార్టీల నేతల డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలకు బండి సవాల్ విసిరారు.'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు.. అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నారు. నేను మీకు సవాల్ చేస్తున్నా. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే నేను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమే. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్ ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే.. వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. శనివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సోదరుడు కోడూరు మహేందర్ గౌడ్ తోపాటు తెలంగాణ ఉద్యమకారులు కుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయా నేతలతోపాటు మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్‌లతో కలిసి మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే సోదరుడు, కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోడూరు మహేందర్ గౌడ్, మెతుకు భాస్కర్, చామనపల్లి సురేందర్ సహా పలువురు పర్టీలో చేరడం సంతోషంగా ఉంది. వారందరికీ బీజేపీ పక్షాన సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాంఅని అన్నారు..దేశంలోని అన్ని మతాలు, వర్గాలను సమానంగా చూడాలన్నదే బీజేపీ విధానం. కానీ బీజేపీ ఏది మాట్లాడినా మతతత్వమని ముద్రవేసే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర మతస్తుల ముందు హిందూ మతాన్ని హేళన చేసేలా మాట్లాడటం సిగ్గు చేటు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్ని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తారా? అసలు వీళ్లు హిందువులేనా?.. మాట్లాడితే అయోధ్య అక్షింతలను కించపరుస్తున్నరు. అసలు రాముడంటే ఎందుకంత కసి? రాముల వారి అక్షింతలను, ప్రసాదాన్ని కూడా కించపరుస్తారా? ఒకాయన రేషన్ బియ్యం అంటారు.. నిన్న కేసీఆర్ 'అక్షింతలు పంచితే, తీర్ధ ప్రసాదాలు పంచితే కడుపు నిండుతదా? కరెంట్, నీళ్లు వస్తయా? అంటున్నాడు...జీహెచ్ఎంసీ ఎన్నికల టైంలో.. నీ బూతు(నమస్తే తెలంగాణ) పేపర్ లో కేసీఆర్ నిఖార్సైన హిందువుని నిలువెత్తు బొమ్మ వేయించుకుని ఓట్లడిగినవ్. మరి ఆనాడు పంచిన అక్షింతలు ఏమిటి? ఆనాడు నువ్వు పంచిన ప్రసాదమేంది? మీరు కలిపితేనే అక్షింతలు, మీరు పంచిందే ప్రసాదమా? ఇతరులు అదే పని చేస్తే తప్పా? ఇతర మతస్తుల ముందు మన మతాన్ని కించపరుస్తవా? నీలాంటోడా దేశ ప్రధాని అయితే.. పాకిస్తాన్ లో టోపీలను చూసి భారత్ ను కూడా పాకిస్తాన్ లో కలుపుతా నంటాడేమో..గతంలో హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే కరీంనగరోళ్లు నీ పార్టీని బొందపెట్టిర్రు.. దేవుడిని నమ్మని నీ కొడుకు ఇట్లనే దేవుడిని కించపర్చేలా మాట్లాడితే.. అహంకారాన్ని దించి గుడి మెట్ల ముందు మోకరిల్లేలా చేసిన చరిత్ర హిందువులది. ఇప్పుడు నీ వంతు వచ్చినట్లుంది. ప్రజలందరూ కలిసి పంచుకున్న అక్షింతలు, ప్రసాదాన్ని కించపరుస్తవా? కుహాన లౌకిక వాదులారా.. హిందూ మతాన్ని, దేవుడి అక్షింతలు, ప్రసాదాన్ని చులకన చేస్తుంటే మీరెందుకు స్పందించడం లేదు?ఇదంతా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పొలిటికల్ డ్రామాలాడుతున్నరు.. ఒకాయన పంద్రాగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తానని అంటుంటే... ఇంకోకాయన సాధ్యం కాదు... రాజీనామా చేస్తానని మీడియాలో బ్రేకింగుల కోసం ఇద్దరూ కలిసి డ్రామాలాడుతూ 6 గ్యారంటీలపై ప్రజల ద్రుష్టిని మళ్లించేందుకు యత్నిస్తున్నారు...వాళ్లిద్దరికీ నేను సవాల్ చేస్తున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని మోసం చేశారు.. ఇప్పుడేమో 6 గ్యారంటీలను అమలు చేశామని అబద్దాలాడుతున్నారు... మీరు 1. మహిళలకు తులం బంగారం, స్కూటీతోపాటు నెలనెలా రూ.2500 బ్యాంకులో జమ చేసినట్లు, 2. ఆసరా పెన్షన్లను రూ. 4వేలు ఇస్తున్నట్లు 3. ఇల్లులేనోళ్లకు జాగా, రూ.5 లక్షలిస్తున్నట్లు, 4.రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇచ్చినట్లు 5. రుజువు చేస్తే నేను పోటీ నుండి తప్పుకునేందుకు నేను సిద్ధం. మీరు నిరూపించకుంటే 17 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?... ఈ సవాల్ కు స్వీకరించే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా? అభ్యర్థుల ఉప సంహరణకు ఎల్లుండి చివరి తేదీ. ఆలోపు నిరూపిస్తే నేను పోటీ నుండి తప్పుకుంటా.. ఎన్నికల్లోపు నిరూపించినా సరే.. నేనే స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తా... దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి... మీకు నిజంగా బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా మేనిఫెస్టో పవిత్రమైనదైతే... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి. ప్రజల ముందు ఆధారాలతోసహా నిరూపించాలి. డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి. అమర వీరుల స్థూపం వద్దకైనా వస్తా... సర్దార్ పటేల్ విగ్రహం వద్దకైనా..భాగ్యనగర్ అమ్మవారి ఆలయం వద్దకైనా సరే... ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్దంగా ఉన్నానని తెలిపారు..

# కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

**కథలాపూర్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆగస్టు నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని వివరించారు. బండి సంజయ్ మాటలు నమ్మవద్దని గెలిచిననాటి నుండి నేటికీ తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణం ఊసే ఎత్తలేదన్నారు. బిజేపి భక్తి మాటలు నమ్మొద్దని అన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో దిక్కు లేదని ఎద్దేవా చేశారు. ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకను ఆప లేరని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తోట్ల అంజయ్య, మండలాధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, సీనియర్ నాయకులు ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ, కాంగ్రెస్సి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కల్లెడ గంగాధర్, యూత్ నాయకులు సంతోష్, రేహాన్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశం

- హాజరైన ఒకే ఒక్కడు కో-ఆప్షన్ సభ్యుడు
- ప్రజా సమస్యల కంటే సొంతపనులే ముఖ్యం
- హాజరు కానీ ప్రజాప్రతినిధులు
- వాయిదా వేసిన ఎంపీపీ సరిగొమ్ముల పావని -వెంకటేష్

**జమ్మికుంట,ఏప్రిల్27( ప్రజా జ్యోతి):** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రతి మూడు నెలలకోసారి జరిగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం శనివారం సభ్యుల కోరం లేక ఎంపీపీ సరిగొమ్ముల పావని - వెంకటేష్ వాయిదా వేశారు.. ఇల్లందకుంట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిగోమ్ముల పావని- వెంకటేష్,ఎంపీడీవో జే. పుల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సభ నిర్వహనకు అవసరమైన ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ సభ్యులు ఒక్కరు కూడా హాజరు కాలేదు..కేవలం ఒకే ఒక్కడు కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ లాలూ మాత్రమే హాజరు కాగా దీనితో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి సరైన కోరం లేకపోవడంతో మళ్ళీ తేదిని ప్రకటించి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి వివిధ సమస్యలపై కులంకుశంగా చర్చించుతామని ఎంపీపీ సరిగొమ్ముల పావని -వెంకటేష్ తెలిపారు..మండల సర్వసభ్య సమావేశానికి సుమారు 21 ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతి 3నెలలకు ఒకసారి తమ శాఖల నివేదికలు సమర్పించాల్సి ఉండగా 12శాఖల అధికారులు మాత్రమే నివేదికలు ఎంపీడీఓ కార్యాలయంలో అందించడం తో తమ వీధుల పట్ల అధికారులకు ఎంత అంకితభావం ఉందొ దీనిని బట్టి కనిపిస్తుంది...పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య, దినసారి అవసరాలకు నల్లాల నీళ్లు లేక మండలప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజా సమస్యల పై చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు సభకు రాకుండా స్వంత పనులు చూసుకోవటం విడ్డూరంగా ఉంది.

## వాకర్స్‌తో చిట్ చాట్..
### ఒక్కసారి గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతా

- కాంగ్రెస్, బిజెపి లకు ఓటు వేస్తే అభివృద్ధి జరగదు
- బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి
- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనువుతానని బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిపి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆయన వాకర్స్ ని కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ అని తెలంగాణ అభివృద్ధి చెందింది కూడా కేసీఆర్ హయాంలోనే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు సొంతంగా ఏ నిర్ణయాలు తీసుకోలేరని అభివృద్ధి జరగాలంటే అది ఒక్క బిఆర్ఎస్ తోనే సాధ్యమని మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పార్లమెంటు ఎన్నికల్లో తనను కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకను అవుతానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు వినోద్ కుమార్ ఉదయాన్నే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకొని అక్కడ వాకర్స్ తో మాట్లాడుతూ సరదాగా గడిపారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యా చదువుకున్న గొప్ప వ్యక్తి వినోద్ కుమార్ అని అలాంటి వ్యక్తిని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ పార్లమ టంటు మరింత అభివృద్ధి చెందుతుందని గతంలో వినోద్ కుమార్ ఆధ్వర్యంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని బిజెపి ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు చేసింది ఏమీ లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే బురదలో వేసినట్టే అని అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతుక కావాలని అలాంటి సత్తా వినోద్ కుమార్ కు ఉన్నదని ఆయన అన్నారు. అనంతరం గ్రౌండ్ ని చూసి త్వరలోనే వాకర్స్ కు ఎలాంటి ఇబ్బంది జరగకుండా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలో నడుస్తూ అందరిని పలకరిస్తూ ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్, కౌన్సిలర్లు గాజుల భాస్కర్, భోగం వెంకటేష్, బచ్చు మాధవి శివశంకర్, ఎంపిపి దొడ్డే మమత - ప్రసాద్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు కడవెరుగు మమత - మోహన్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాప్‌లపై ఉక్కుపాదం
### - సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాప్ లకు నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ లకు విక్రయిస్తే చర్యలు తప్పవని సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డిఎస్పీ మాట్లాడుతూపార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్ లపై దాడులు నిర్వహించి 96 కేసులల్లో 4,60,623 రూపాయల విలువ గల 760 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 109 కేసులల్లో 5,17,123 రూపాయలు విలువ గల 957 లీటర్ల మద్యం సీజ్ చేసి ఉక్కుపాదం మోపడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వైన్స్ యజమానులు కూడా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు.

# చేనేత కార్మికుడి కుటుంబానికి పరామర్శ

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): సిరి**సిల్ల పట్టణంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు అడిచర్ల సాయికుమార్ కుటుంబ సభ్యులను శనివారం ఏఐసిసి ఇంఛార్జి దిపాదాస్ మున్షీ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మేల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, ఏఐసిసి సెక్రటరీలు రోహిత్ చౌదరి, విష్ణు నాథ్, ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులు పరామర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ హామీ ఇచ్చారు. అడిచర్ల సాయికుమార్ కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని ,వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సిరిసిల్లలో పద్మశాలి కమ్యూనిటీకి ఎమ్మెల్యే, ఎంపీలు చేసిందేమిలేదు

- 26 వేయిల పవల్ లూమ్స్, కార్మికులకు ఎలాంటి ఉపాధి చూపలేదు
- పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారు
- బిజెపి ప్రభుత్వ చేనేత బట్టపై 12 శాతం జీఎస్టీ వేసింది
- బతుకమ్మ చీరెలు బిల్లులు గత బిఆర్ఎస్ సర్కార్ చెల్లించలేదు
- పాత పవర్ లూం తీసివేసి కోత్తవి ఏర్పాటు చేస్తాం
- నాలుగు నెలల్లో ఐదుగురు కార్మికులకు చనిపోవడం బాధాకరం
- ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత కార్మికులకు కొత్త పాలసి తీసుకొస్తాం
- ఆధునిక అంత్రాలుర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం
- ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఎమ్మెల్యే, ఎంపీలు సిరిసిల్లలో పద్మశాలి కమ్యూనిటీకి ఏం చేయలేదన్నారు. 26 వేల పవల్ లూమ్స్, కార్మికులకు ఎలాంటి ఉపాధి చూపెట్టలేదన్నారు. పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ చేనేత బట్టపై 12 శాతం జీఎస్టీ వేసిందన్నారు. బతుకమ్మ చీరెలు బిల్లులు గత బిఆర్ఎస్ సర్కార్ చెల్లించలేదన్నారు. పాత పవర్ లూం తీసివేసి కోత్తవి ఏర్పాటు చేస్తామని, గత నాలుగు నెలల్లో ఐదుగురు కార్మికులకు చనిపోవడం భాధకరం అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత మా ప్రభుత్వం కార్మికులకు కొత్త పాలసి తీసుకొస్తామన్నారు. రెండు పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నారని, మా పార్టీ నేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అన్నారు. ఆధునిక అంత్రాలుర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. అనంతరం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఏఐసీసీ ఇంఛార్జి ధిపాదాస్ మున్షీ ,ఏఐసిసి సెక్రెటరీలు రోహిత్ చౌదరి, విష్ణు నాథ్ సిరిసిల్లలో జరుగుతున్న పరిణామాలు నేతన్నలతో మాట్లాడడానికి వచ్చారన్నారు. ఆత్మహత్యలు దురదృష్టకరం అని, బీజేపీ, బీఆర్ఎస్ లు శవరాజకీయాలు చేస్తున్నాయన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆత్మహత్యలు వద్దని, బతకడం ముద్దు అని చెప్పానని తెలిపారు. మా ప్రభుత్వం మిద మీరు పెట్టిన బకాయిలు తీరుస్తున్నామన్నారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయచ్చు .ముందు నేతన్నల కు ధైర్యంగా ఉంచే ప్రయత్నం చేస్తాం అన్నారు. ఈరోజు బాధిత కుటుంబాలను పరమర్శించామని, మీ ప్రభుత్వం కి కేవలం బతుకమ్మ చీరల మీదే ద్యాస ఉండేదన్నారు. జీఓ నంబర్ 1 ద్వారా బట్టలు ఆర్డర్ ఇవ్వడానికి గతంలో కంటే అదనంగా ఇచ్చేలా మా పాలసీ ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ఆగిందని, ప్రభుత్వం మంచి పాలసీ తీసుకుంటామాన్నారు. ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా ఉన్నారన్నారు. ప్రొడక్ట్ పెంచుతామని, వారికి అధిక పని కల్పిస్తామాన్నారు. సిరిసిల్ల వస్త్రాలకు మార్కెటింగ్ చేయడానికి అవసరమైతే హైదారాబాద్ లో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ప్రతిపక్షాలకు బాధ్యత లేదా అన్నారు. పార్లమెంట్ సభ్యుడు స్పందించరని, చేనేత మీద 12 శాతం జీఎస్టీ విధించారన్నారు. ఈ 5 సంవత్సరాల్లో బండి సంజయ్ చేనేత కార్మికులకు ఏం చేశారో చెప్పాలన్నారు. అది శ్రీనివాస్, మేము బలహీన వర్గాల నుండి వచ్చామని, వారి సమస్యలు తెలుసన్నారు. గతంలో 12 వేల అంత్యోదయ కార్డులు ఉండేవని, వాటిని ఎందుకు రద్దు చేశారన్నారు. అవి ఉంటే ఇప్పుడు 35 కిలోల బియ్యం వచ్చేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, దయచేసి ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. ప్రతిపక్షాలకు చెబుతున్న ఇది మీరు చేసిన తప్పు నాలుగు నెలల్లో మేము వచ్చి చేసిన దానిలో ఇది జరగలేదన్నారు. మీ విధానాలు సరైనవి లేక పోవడం వల్లే ఈరోజు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీజేపీ, బీఆర్ఎస్ లను విమర్శించారు.

# రాజన్న సేవలో ఐపఎస్ సందీప్ కుమార్ సుల్తానియా

**వేములవాడ, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా రాజన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ గౌతమిలతో కలిసి దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్ శేష వస్త్రము, లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఎడ్ల శివ సాయి, స్థానిక తహసిల్దార్ మహేష్ ఉన్నారు.

# తీయదనం మాటున గరళం...?

-మామిడిని మగ్గించేందుకు రసాయనాలు...?

-చిరు వ్యాపారుల నుంచి..!

-హెూల్ సేల్ వ్యాపారుల వరకు..!

-యథేచ్ఛగా అమ్మకాలు....

-క్షేత్రస్థాయిలో కానరాని అధికారుల నిఘా..!

ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:
మామిడి పండ్లు మధుర ఫలాలు... వాటిని తినేందుకు చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ అమితంగా ఇష్టపడతారు. అయితే మార్కెట్ లో లభించే మామిడి పండ్ల మాటున విషం దాగుండనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాంప్రదాయ బద్ధంగా బట్టిలో కాకుండా కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్, ఇథనాల్ అనే రసాయనాలతో మగ్గిస్తున్నారు. ఫలితంగా వాటి సహజ రుచిని కోల్పోవడంతో పాటు అనారోగ్యాలకు కారణమవుతున్నారనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది. మామిడిపండ్లు అంటే ఇష్టం ఉండని వారెవరూ ఉండరు. ప్రకృతిలో లభించే పండ్లలో అత్యంత రుచితో పాటు అనేక పోషకాలున్న మధుర ఫలాలు మామిడి పండ్లు. వ్యాపారుల అత్యాశ వల్ల మామిడి పండ్లు తమ సహజ రుచులను కోల్పోవడంతో పాటు విషతుల్యంగా మారుతున్నాయి. ఒకప్పుడు మామిడిపండును తింటే ఉండే రుచి నేడు మార్కెట్ లో లభించే పండ్లలో కానరావడం లేదు. సహజ సిద్ధంగా కాకుండా రసాయనాలతో వాటిని మగ్గించడం వల్లే వాటి రుచిలో మార్పు రావడంతో పాటు విషంగా మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. చిన్న చిన్న వ్యాపారుల నుండి మొదలుకొని

హెూల్ సేల్ అమ్మకం దారుల వరకు అందరూ మామిడి పండ్లను మగ్గించేందుకు ఇథనాల్ తో పాటు కాల్షియం కాలుష్యం కార్బైట్ అనే రసాయనాలను వాడుతుంటారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలున్నాయి.

ఒకప్పటి తీయదనం ఎక్కడ..?

మామిడి పండ్ల తియ్యదనం మహా మధురం. ఒకప్పుడు బట్టిలో సహజ సిద్ధంగా మగ్గించిన మామిడి పండ్లు ఎంతో రుచిగా ఉండేవి. వాటి రంగు,రుచి మధురంగా ఉండేది. అయితే ప్రస్తుతం

లభిస్తున్న పండ్లను సహజ సిద్ధంగా కాకుండా కాల్షియం కార్బైట్, ఇథనాల్ పౌడర్ల ద్వారా కృత్రిమంగా మగ్గిస్తున్నారు. ఫలితంగా అవి సహజ రుచిని కోల్పోయి చప్పగా ఉంటున్నాయని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. కృత్రిమ పద్ధతికి అలవాటు పడ్డ వ్యాపారులు త్వరితగతిన పండ్లను మగ్గించేందుకు చైనా నుండి దిగుమతి చేసుకున్న ఇథనాల్ పౌడర్ ను వాడుతున్నట్టు తెలుస్తుంది. కార్బైట్ తో 3 నుండి 4 రోజులు పట్టే సమయం ఇథనాల్ పౌడర్ తో 24 గంటల నుండి 48 గంటల్లో పచ్చని కాయలను పండ్లుగా మారుస్తున్నట్లు తెలుస్తుంది. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మామిడి పండ్ల వ్యాపారుల ఆగడాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):
కల్లూరు బస్టాండ్ లో 60 రోజులపాటు దాతల సహకారంతో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కల్లూరు ఎంపీడీవో దాసరి చంద్రశేఖర్ అన్నారు.ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 26 వ రోజుకు చేరుకున్న సందర్భంగా శనివారం బత్తులపల్లి పంచాయతీ సెక్రెటరీ ఏ.రాజశేఖర్ రెడ్డి తన దాతృత్వంతో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రయాణికులకు మజ్జిగ

అందజేశారు.భానుడి భగభగ లతో ప్రయాణికులు డిహైడ్రేషన్ కు గురికాకుండా ఉండేందుకు దాతలు ముందుకు వచ్చి ప్రతిరోజు వారికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కృషితో గత మూడు సంవత్సరాలుగా వేసవిలో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి చల్లని మినరల్ వాటర్ తో పాటు మజ్జిగ కూడా అందించడం హర్షనీయం అన్నారు.ఏ బస్టాండ్ లో ప్రయాణికులకు ఇంత మంచి సౌకర్యాలు లేవని ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సత్తుపల్లి డిపో యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బత్తులపల్లి పంచాయతీ సెక్రెటరీ ఏ రాజశేఖర్ రెడ్డి దాతృత్వాన్ని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు కూడా చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీఓ సురేష్ బాబు,పంచాయతీ సెక్రెటరీ కృష్ణారావు, తదితరులు

## విద్యుత్ ఘాతంతో మూడు ఆవులు మృతి

నేలపైన విద్యుత్ వైర్లు.
విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే ఘటన.
ఆరోపిస్తున్న బాధితులు.

కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి
విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నోరులేని మూగజీవాలు బలయ్యాయి. వాటితో తమ వ్యవసాయాన్ని సాగిస్తున్న రైతు కుటుంబాలు బోరున వినిపిస్తున్నాయి. వారం రోజులు గడిచినా నేలపైన విద్యుత్ తీగలు ఉండడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి పరాకాష్టగా కనిపిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన భానోత్ రామ్ చంద్, బాదావత్ హనుమాన్, బానోత్ మోతిలాల్ లకు చెందిన మూడు ఆవులు ఇదే గ్రామానికి చెందిన బానోతు లక్ష్మణ్

పొలంలో నేలపై ఉన్న విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాతపడ్డాయి. శనివారం ఉదయం మేత కోసం వెళ్లిన ఆవులు ఒకదాని వెంట ఒకటి నేలపై ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్ర గాలి దుమారం తోడవడంతో ఎక్కడికి అక్కడ విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి. ఈ నేపథ్యంలో సూర్య తండాలో వ్యవసాయ భూములలో సైతం అనేక విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ విషయమై అదే రోజు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు రైతులు, గ్రామస్తులు తెలియజేశమన్నారు. అయితే విద్యుత్ అధికారులు కొంతమేరకు మాత్రమే విద్యుత్ తీగలను సరిచేసి మిగిలిన వాటిని అలాగే వదిలేశారు. దీంతో లక్ష్మణ్ పొలంలో ఉన్న విద్యుత్ తీగలు సరిచేయకుండానే వాటికి విద్యుత్ సరఫరా చేశారు. దీంతో మూడు ఆవులు మృతి చెందాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క ఆవు విలువ 40 వేల వరకు ఉంటుందని బాధిత రైతులు బోరున విలపిస్తూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందని పేర్కొంటున్నారు. సత్వరమే విద్యుత్ తీగలు మరమ్మత్తులు చేసి నష్టపోయిన తమకు పరిహారం చెల్లించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే రాగమయిని మర్యాదపూర్వకంగా కలిసిన పసుపులేటి

కల్లూరు ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని కల్లూరు మండలం కిష్టయ్య బంజర గ్రామం( కాంగ్రెస్ బూత్ కమిటీ) కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు

శనివారం మర్యాద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.గ్రామ సమస్యలు, గ్రామానికి డెవలప్మెంట్ నిధులు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీను,జగం నరసింహారావు,కంభంపాటి పుల్లాచారి,రామడుగు పురుషోత్తం,వాడపల్లి శ్రీను, భూక్యా బాలకృష్ణ,పసుపులేటి శివ,జగం నరేష్,సతెనపల్లి శ్రీరాములు,భూక్య బాలకృష్ణ ఎల్లంకి సూర్యం,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలి: డా. సంజయ్ జి. కోల్టే

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:
ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్

జి. కోల్టే అన్నారు.
శని వారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు , శంకర ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ రోహిత్ రాజ్ లతో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కు 72 గంటల ముందు ఎంసిసి బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ టర్నోవర్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ విస్తృత పరచాలన్నారు. పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ.. నిఘా పకడ్బందీగా చేపట్టాలని, సీజర్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని ఆయన తెలిపారు.

వ్యయ పరిశీలకులు , శంకర ఆనంద్ మిశ్రా లు మాట్లాడుతూ, వ్యయ పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజర్ ల విషయంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ, ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ సెగ్మెంట్ లు రెండు (కొత్తగూడెం మరియు అశ్వారావుపేట) మన జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. వాటికి సహాయ రిటర్నింగ్ అధికారులు గా ఆర్. డి. ఓ కొత్తగూడెం మరియు అధనపు కలెక్టర్ (రెవెన్యూ ) ఉన్నారన్నారు. అందరు ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల పపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యాన్ పవర్, ఎంసిసి, బందోబస్తు, శిక్షణ, ఎక్సైజ్, ఏఎంఎఫ్, రవాణా, వ్యయ పర్యవేక్షణ, కంట్రోల్ రూం, సువిధ అనుమతులు, పోస్టల్ బ్యాలెట్ తదితర నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నియోజకవర్గంలో చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన , నోడల్ ఆఫీసర్లు, ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుల నియామకాలలో అర్హులకు న్యాయం చేయాలి

ఎస్ఓ టు జిఎం కి వినతిపత్రం అందజేత ..

మణుగూరు రూరల్ , ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :
సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకాలలో వార్డ్ బాయ్ లకు, పరుగు పందెం అర్హులకు భూ నిర్వాసితులకు, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఏరియా ఎస్ ఓ

టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో అవినీతికి సంబంధించి స్థానిక నిరుద్యోగుల నుండి సంబంధిత కాంట్రాక్టర్ అనుచరులు ఇక్కడే తిష్ట వేసి లక్షలు వసూలు చేస్తున్నారన్నది మాకున్న సమాచారం పరుగు పందెంలో అర్హత సాధించిన నిర్వాసితులకు కావచ్చు ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పర్మినెంట్ వార్డు బాయ్ ల రాకతో ఉపాధి కోల్పోయిన వారిలో మిగిలిన ఇద్దరు వార్డు బాయ్ లు కావచ్చు కాంట్రాక్టర్ పక్కన పెట్టారన్నది కూడా అంతే వాస్తవం ఇప్పటికే 30 మందికి పైగా సెక్యూరిటీ గార్డులుగా పనిలో చేరారని తెలిసింది. ఇంకా కొంతమంది మెడికల్ విటిసి శిక్షణ లో ఉన్నారని కూడా సమాచారం ఉంది, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడినా దాన్ని కూడా కట్టడి చేయాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానిదే నని జేఏసీగా మేము అభిప్రాయపడుతున్నాము. కాంట్రాక్టర్ అవినీతిపై ఏరియా యాజమాన్యానికి లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేశామని పత్రికలో వార్తలు కూడా చూశాము, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే దీని ప్రభావం రేపు జరగబోయే మణుగూరు ఓసి ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. మాకు ఎలాంటి ఉపాధి కల్పించడం లేదు అని ఇప్పటికే నిర్వాసితులు ప్రకటిస్తున్న సందర్భం, మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు గానే కాకుండా ఒక బాధ్యత కలిగిన రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలుగా మా విజ్ఞప్తిని సింగరేణి యాజమాన్యం గౌరవించాలని కోరుతున్నాం అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ని మందలించి ఐనా సరే లేదా గట్టిఆదేశాలు జారీ చేసి ఐనా పర్వాలేదు
ఉపాధి కోల్పోయిన ఇద్దరు వార్డ్ బాయ్ లకు నిర్వాసితులకు, పరుగు పందెంలో అర్హులకు ఉపాధి కల్పించే విధంగా ఏరియా యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. కాంట్రాక్టర్లు ఎంతటి వారైనా సింగరేణి అధికారుల ఆదేశాలు అమలు చేయాల్సిందే అవినీతి కాంట్రాక్టర్లను నియంత్రించే విషయంలో సింగరేణి యాజమాన్యం చిత్తశుద్ధిని ప్రదర్శించాలని కోరుతున్నాం అన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నిర్వాసితులకు మరియు ఉపాధి కోల్పోయిన వార్డు బాయ్ లకు పరుగు పందెంలో అర్హత పొందిన వారికి న్యాయం చేయాలి కాంట్రాక్టర్ అవినీతిపై చర్యలు చేపట్టాలి .ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి. వృత్తి పన్ను పేరుతో కాంట్రాక్టర్ విధిస్తున్న జీతపు కోతను నిలిపివేయాలి. 2024 మార్చి 31 వరకు సీఎం పిఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లు అందజేయాలి. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగి లాల్, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఏరియా నాయకులు సమ్మయ్య, పి ఓ డబ్ల్యు కార్యదర్శి సాధన పల్లి రవి విద్యాసాగర్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం

ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, వై.విక్రమ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి

ఖమ్మం, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి.
ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీసును ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు లో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా లోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు విద్యనభ్యసించే జిల్లా విద్యార్థులు శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో దేశ విదేశాలలో స్థిరపడాలన్నారు. అందుకోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి, వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీ నాయుడు, యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 8886661866, 8886861866 నెంబర్కు సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

## నేడు సత్తుపల్లిలో జరిగే సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్

తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):

పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్ హాల్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ లెవెల్ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. గారు విచ్చేస్తున్నారు. మండల కాంగ్రెస్, తెదేపా, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## తల్లాడలో మండుటెండలో వాహనాలను తనిఖీచేసిన వైరా సీఐ సాగర్

తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):
దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరుకు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ చెక్ పోస్ట్ ను వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావత్ సాగర్ పరిశీలించారు. అనంతరం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. మండుటెండలో సైతం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్య రాజ్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు
# నమ్మేస్థితి లేదు

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడి వారో తెలియదు. అలాంటి వారికి ఓటెలా వేస్తారు. కొండగట్టుకు, వేములవాడకు నిధులు ఇస్తాం అంటే మాజీ సీఎం కేసీఆర్ సహకరించలేదు. కేసీఆర్‌కు వినోద్ ఎందుకు లేఖ రాయలేదు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానమే. కొన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు. ఎన్నికలు ఉన్నప్పుడే కేసీఆర్ అలారం పెట్టుకుని నిద్ర లేస్తారు' అని సంజయ్ అన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారన్నారు. గతంలో హామీలు నిలబెట్టుకోనందుకే భారాసను ప్రజలు బొందపెట్టారని దుయ్యబట్టారు. మహిళల ఖాతాల్లో రూ.2,500 జమ చేసినట్లు కాంగ్రెస్ ఆధారాలు చూపాలి. ఆసరా పింఛన్లు రూ.4 వేలు, విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చినట్లు చూపితే పోటీ నుంచి తప్పుకోవడానికి నేను సిద్ధం. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి వైదొలుగుతారా? ఎల్లుండి(సోమవారం) వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా. లేదంటే 15 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ నుంచి విరమించుకుంటుందా?అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

మొదటిపేజీ తరువాయి..

అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు.

'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

పోరుబందర్,ఏప్రిల్27: వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు.

## తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బీజేపీ, ఇతర శక్తులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించు కున్నామని.. ముఖ్యమంత్రితో పాటు ఇతర నాయకులతో చర్చించామన్నారు.భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలు కూడా వారి ముందు పెట్టామని.. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారన్నారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ గుర్తు చేశారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా... అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సీపీఎం సహకారంతో భవిష్యత్ లో ముందుకెళతామని ప్రకటించారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందని భావిస్తున్నానన్నారు. కమ్యూనిస్టుల్లో మరో పార్టీ అయిన సీపీఐ ఇప్పటికే కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలసి పోటీ చేశాయి. అయితే సీపీఐకి ఒక్కటంటే ఒక్క స్థానమే కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త గూడెం కేటాయించడంతో అక్కడ సీపీఐ గెలిచింది. కానీ తమకు కూడా ఒక్క సీటే కేటాయిస్తామని చెప్పడంతో .. సీపీఎం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులు పెట్టుకోలేదు. విడిగానే పోటీ చేసింది. బలం ఉన్న చోటల్లా పోటీ చేసినా.. స్వయంగా తమ్మినేని వీరభద్రం పోటీ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా డిపాజిట్లు కూడా రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ అభ్యర్థులు నామినేషన్లు కూడా వేశారు. జాతీయ స్థాయిలో కూడా కలసి పని చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇక్కడ పోటీ చేయడం తగదని నిర్ణయించారు. అయితే సీపీఎం అభ్యర్థుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంతో కొంత నష్టం జరుగుతుందన్న భావనతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేస్తున్న కమ్యూనిస్టులతో మాట్లాడాలని నిర్ణయించుకన్నారు. అందుకే తమ్మినేని వీరభద్రంను సిఎం రేవంత్ చర్చలకు ఆహ్వానించి నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొంత ఓటు బ్యాంక్ ఉన్న సీపీఎం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొంత మేర ఓట్లు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## కేసీఆర్ కరెంట్ కోతలు ఉత్తిదే

మొదటిపేజీ తరువాయి..

చాలా విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయని కేసీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలని ట్వీట్ చేశారు కేసీఆర్. అయితే కేసీఆర్ ట్వీట్ పై స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. విచారణకు వెంటనే ఆదేశించారు. దీనిపై విచారణ చేపట్టిన మహబూబ్ నగర్ విద్యుత్ అధికారులు.. ఎలాంటి పవర్ కట్స్ లేవని తేల్చి చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ నివాసముంటున్న ప్రాంతంలో చెక్ చేశామని.. విద్యుత్ సబ్ స్టేషన్లో కూడా రికార్డులను చెక్ చేశామన్నారు. ఎలాంటి పవర్ కట్స్ లేవని విద్యుత్ అధికారులు స్పష్టం చేశారు. లేనిపోని అబద్దాలతో కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. మొన్న సూర్యాపేటలో కరెంట్ పోయిందని అబద్ధం చెప్పారు. ఇవ్వాళ మహబూబ్‌నగర్‌లోనూ ఇప్పుడు అవే అబద్దాలు చెప్పారని ఫైరయ్యారు. కేసీఆర్‌కు మరీ ఇంత అధికార దాహం ఎందుకని ప్రశ్నించారు. ఓడిన తర్వాత కూడా ఆయనకు ఇంకా గర్వం తగ్గలేదన్నారు.

## మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

మొదటిపేజీ తరువాయి..

మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండ?ఖమ్మం?వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## ప్లాస్టిక్ వినియోగంతో విపత్కర పరిస్థితులు
### పలువురు ప్రముఖుల హెచ్చరిక

విజయనగరం,ఏప్రిల్27( : భూమి మీద ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు ఎక్కువవుతోందని,దీని వల్ల పర్యావరణం చాలా విపత్కర పరిస్తుతులు ఎదుర్కోవలసివస్తుందని వైస్-ఛాన్సలర్ ప్రొ. వి.కట్టమని హెచ్చరించారు. ఇది భూమిపై మానవ మనుగడకు సవాలు విసురుతోందని అన్నారు. దీనిని నివారించ దానికి విచక్షణ, విలువల తో కూడిన ప్రవర్తన, జీవన శైలి మార్పు అవసరమని పిలుపునిచ్చారు. సిటియులో ప్లానెట్ వెర్సస్ ప్లాస్టిక్ పై సదస్సు గ్లోబల్ వార్మింగ్ మరియు వాతావరణ మార్పు రాబోయే కొద్దికాలంలో నీటి సంక్షోభాన్ని సృష్టించవచ్చునాని దీని కారణంగా భూమిపై ప్రజలమధ్య అంతర్గత యుద్దాలు, సంఘర్షణలకు దారితీసి అవకాశం ఉందని అన్నారు. శనివారం సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం 2024 థీమ్ అయిన 'ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పంజాబ్ సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాఘవేంద్ర పి.తివారి మాట్లాడుతూ పురుగుమందులు మరియు రసాయనిక ఎరువులు వాడటం వలన లిథోస్ఫియర్, హైడ్రోస్ఫియర్ మరియు అట్మాస్ఫియర్ నాణ్యత దెబ్బతింటుందని నేల, గాలి, నీటి నాణ్యతను కాపాడేందుకు భవిష్యత్ తరాలకు అందించేటందుకు ప్రజలు ప్రయత్నించాలని అన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.